జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 92 | హైదరాబాద్, జనవరి 23 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ర్యాలీలు, రోడ్ షోపై ఆంక్షలు పొడిగింపు!

## 5 రాష్ట్రాల ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం..




ఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా తీవ్రత పెరగుతున్న నేపథ్యంలో ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల ప్రచారంపై ఆంక్షలు పొడిగించింది. రోడ్ షోలు, ర్యాలీలపై ఈనెల 31 వరకు నిషేధం విధించారు. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, పంజాబ్ రాష్ట్రాలకు వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఓ వైపు ఓమిక్రాన్, కరోనా కేసులు పెరుగుతుండటంతో ఈసీ బహిరంగ రోడ్ షోలు, ర్యాలీలను నిషేధించిన విషయం తెలిసిందే. తాజాగా ఈరోజు కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర ఆరోగ్య శాఖ, నిపుణులు, ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాల ఉన్నతాధికారులు, ప్రధాన ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. అధికారులు సూచనలు పరిగణలోకి తీసుకుని మరోసారి ర్యాలీలు, రోష్ షోలపై నిషేధం పొడగించింది. భౌతిక ర్యాలీలపై ఎన్నికల సంఘం నిషేధం పెంచింది. బహిరంగ సభకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపినప్పటికీ జనవరి 31 వరకు ఏ రాజకీయ పార్టీ భౌతిక ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించకూడదని ఎన్నికల సంఘం తెలిపింది. భౌతిక ర్యాలీ, రోడ్ షోలపై నిషేధాన్ని జనవరి 31 వరకు ఎన్నికల సంఘం కొనసాగించింది . డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసేందుకు కమిషన్ 5 నుంచి 10 మందికి పెంచింది . మొదటి దశ అభ్యర్థులకు జనవరి 28 నుంచి, రెండో దశ అభ్యర్థులకు ఫిబ్రవరి 1 నుంచి ఈ సడలింపు వర్తిస్తుంది. తొలి దశ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను జనవరి 27న ఖరారు చేయనుండగా, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు బహిరంగ సభలకు అనుమతిస్తూ ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కమిషన్ నిర్ణయం ప్రకారం, అభ్యర్థులు బహిరంగ సభలను గరిష్టంగా 500 మంది లేదా 50 శాతం స్థలంతో బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించవచ్చు. నిర్దేశించిన పరిమితి ప్రకారం ఈ ఈవెంట్‌లను జనవరి 28 నుండి ఫిబ్రవరి 8 వరకు నిర్వహించవచ్చు. రెండో దశ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను 2022 జనవరి 31న ఖరారు చేస్తారు. అందుకే రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు బహిరంగ సభలకు అనుమతి ఇవ్వాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ సమయంలో, స్థలం ప్రకారం.. నిర్దేశించిన పరిమితి ప్రకారం గరిష్టంగా 500 మంది లేదా 50 శాతం మంది వ్యక్తులతో బహిరంగ సభలు అనుమతించడం జరుగుతుంది. ఈ సమావేశాలు ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 12 వరకు నిర్వహించవచ్చు. అలాగే, 5 మందికి పైగా ఇంటింటికీ ప్రచారం చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతి కూడా ఇచ్చింది. ఇప్పుడు 5 మందికి బదులు 10 మంది ప్రచారానికి వెళ్లవచ్చు. ఇందులో సెక్యూరిటీ సిబ్బందిని ప్రత్యేకంగా ఉంచారు. అదే సమయంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించే ఇతర మార్గదర్శకాలు యథాతథంగా కొనసాగుతాయి. దాని ప్రకారం సమావేశాలు నిర్వహించవచ్చు. సాధారణ కరోనా పరిమితులతో వీడియో వ్యాన్‌ల ద్వారా ప్రచారాన్ని కూడా ఎన్నికల సంఘం అనుమతించింది. ఇందులో, బహిరంగ స్థలం సామర్థ్యం ప్రకారం.. ఎస్ఆర్‌డిఏ నిర్ణయించిన పరిమితి ప్రకారం గరిష్టంగా 500 మంది లేదా 50 శాతం మంది పాల్గొనవచ్చు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కరోనా నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో సరైన ప్రవర్తన, మార్గదర్శకాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌తో పాటు ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంటుందని.. నామినీలను గుర్తించి వారికి తెలియజేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని తెలిపింది.

# అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు..!



హైదరాబాద్: దళితబంధు పథకం అమలును వేగవంతం చేస్తోంది తెలంగాణ రాష్ట్ర సర్కార్. తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ వీడియో కాన్ఫహాజరు కాగా, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్.సి. కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్, బీ.ఆర్.కె ఆర్ భవన్ నుండి సి.ఎస్ సోమేశ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 118 శాసన సభ నియోజక వర్గాల్లో దళితబంధు పథకం అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతీ నియోజక వర్గంలో కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని 100 మంది లబ్దిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో 100 శాతం గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసన సభ్యుల సలహాతో లబ్దిదారులను ఎంపిక చేసి జాబితాను సంబంధిత జిల్లా ఇంచార్జ్ మంత్రులతో ఆమోదింపచేయాలని సూచించారు. ప్రతీ లబ్దిదారుడికీ ఏ విధమైన బ్యాంకు లింకేజి లేకుండా 10 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారు. లబ్ది దారుడు కోరుకున్న యూనిట్ నే ఎంపిక చేయాలని సూచించారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి మంజూరైన రూ.10 లక్షలనుండి పదివేల రూపాయలతో ప్రత్యేకంగా (మిగతా 2లో..)

# బీజేపీతో పేదల బతుకులు పిప్పి: హరీష్ రావు



సిద్దిపేట: ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా పేదల బతుకులు పిప్పి అవుతున్నాయని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. జిల్లాలోని గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న పార్టీ బీజేపీ అని ఆయన ఆరోపించారు. అన్నం పెట్టిన చేయ్యేదో, సున్నం పెట్టే చేయి ఏదో ప్రజలకు తెలియాలని ఆయన పేర్కొన్నారు. సిలిండర్ ధర తగ్గించండి అంటే.. దేశం కోసం, ధర్మం కోసం, ధరలు పెంచాం అంటారని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పేదింటి ఆడపడుచు పెళ్లికి కులం మతం అనేది లేకుండా కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మెన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మెన్ రాజమౌళి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఆన్‌లైన్ క్లాసులు



హైదరాబాద్: కరోనా కేసులు భారీగా పెరుగుతోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సంక్రాంతి సెలవులను జనవరి 30 వరకు పొడగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వ స్కూళ్ల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. 8,9,10వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వాహిచాలని ప్రభుత్వం ఆదేశించింది. (మిగతా 2లో..)

## యూపీలో పొత్తులు ప్రకటించిన ఒవైసీ



లక్నో: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులను ఏఐఎంఐఎం ఖరారు చేసింది. బాబు సింగ్ కుష్వాహ, భారత్ ముక్తి మోర్చాతో తమ పార్టీ పొత్తు కుదుర్చుకుందని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వంలో ఇద్దరు ముఖ్యమంత్రులు, ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు ఉంటారని చెప్పారు. ముఖ్యమంత్రులలో ఒకరు ఓబీసీ వర్గానికి చెందిన వారు, మరొకరు దళిత వర్గానికి చెందిన వారు ఉంటారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రుల్లో ముస్లిం వర్గానికి చెందిన వారు ఒకరు ఉంటారని వివరించారు. కర్హాల్ నుంచి అఖిలేష్ పోటీ ఖరారుకాగా, ఓం ప్రకాష్ రాజ్‌భర్‌కు చెందిన సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీతో పొత్తు ఉంటుందని ఒవైసీ ఇంతకుముందు ప్రకటించారు. అయితే, కూటమి నుంచి రాజ్‌భర్ తప్పుకుని సమాజ్‌వాదీ పార్టీతో జతకట్టారు. (మిగతా 2లో..)

# జమ్మూ, కశ్మీర్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు..!

## కీలక వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్ షా



ఢిల్లీ : జమ్మూ,కశ్మీర్ విభజన ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలో అక్కడ ఎన్నికలు జరుగుతాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం చెప్పారు. జమ్మూ - కాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా గురించి కూడా ఆయన కీలక ప్రకటన చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పిస్తామని లోక్‌సభలో హామీ ఇచ్చానని ఆయన చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ జిల్లా సుపరిపాలన సూచికను విడుదల చేసిన కేంద్ర హోం మంత్రి.. ప్రారంభించిన సుపరిపాలన సూచిక జిల్లా వ్యవస్థను మెరుగుపరచడంలో ఫలిత లక్ష్యం, బట్వాడా యంత్రాంగాన్ని రూపొందించడంలో గొప్ప ప్రయోజనాన్ని కలిగిస్తుంది. జమ్మూలో -కాశ్మీర్ ప్రజలు ఇష్టపడతారు. ఇండెక్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, పథకాలు, కార్యక్రమాలను జిల్లా స్థాయిలో పర్యవేక్షించేందుకు వీలవుతుందని అమిత్ షా తెలిపారు. జమ్మూ, కాశ్మీర్ కోసం డీలిమిటేషన్ కమిషన్ ముసాయిదాను ఇప్పటికే సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. కేంద్రపాలిత ప్రాంతం కోసం అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను తిరిగి నిర్ణయించే ఉద్దేశ్యంతో ఏర్పాటైన డీలిమిటేషన్ కమిషన్, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్‌లకు 16 స్థానాలను రిజర్వ్ చేసింది. జమ్మూ ప్రాంతంలో గిరిజనులు.. రాష్ట్రంలో ఆరు అదనపు సీట్లు, కాశ్మీర్ లోయలో ఒక సీటు అదనంగా ప్రతిపాదించారు. దీనిపై పలు పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో నేషనల్ కాన్ఫరెన్స్ నివేదికపై ప్రస్తుత రూపంలో సంతకం చేయబోమని తెలిపింది. జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ఆగస్టు 2019లో పార్లమెంట్‌లో ఆమోదించిన తర్వాత ఫిబ్రవరి 2020లో (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# JaiBahujan

AmbedkarTV Channel New program

**“మీలో ఎవరు లెజండ్ బహుజన్?**
**ప్రశ్న మాది.. లక్ష మీది !”**

We Identified Bahujan leaders and social Reformers
You too can suggest Names

భగవాన్ గౌతమ బుద్ధ,
1. డా.బీఆర్ అంబేడ్కర్, రమాభాయి అంబేడ్కర్
2.జ్యోతిరావుపూలే
3.సావిత్రిబాయి పూలే
4.షేక్ ఫాతిమా
5.నారాయణ గురు
6. ఈ.వి పెరియార్ రామస్వామినాయకర్
7.ఝల్కరీబాయి,ఝాన్సీలక్ష్మిభాయి( దూపు)
8.చాకలి ఐలమ్మ
9.మాన్యశ్రీ కాన్షీరామ్ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు
10.కాళోజి నారాయణరావు (కవి)
11.ఎస్.ఆర్.శంకరన్ ఐ.ఎ.ఎస్
12.కొమురం భీమ్
13.మౌలానా ఆజాద్
14.మదర్ తెరిస్సా
15.ఛత్రపతి, సాహు మహరాజ్ ,శివాజి,జిజియాభాయి తల్లి కొల్హాపూర్ సంస్థానంరాజు
16. బాబు జగ్జీవన్ రామ్
17.బి.శ్యామ్ సుందర్
18. కొండా లక్ష్మణ్ బాపూజీ
19. భాగ్యరెడ్డి వర్మ
20.బి.ఎస్ వెంకట్ రావు
21. సర్ధార్ సర్వాయి పాపన్న
22. సర్దార్ గౌతు లచ్చన్న
23.బరోడా మహారాజ్, షాయాజిరావు గైక్వాడ్
24.సంత్ రవిదాస్
25.టిఎస్ క్రిష్ణాన్ ఐ.ఎ.ఎస్
26.లక్ష్మణ స్వామి ముదిరాజ్
27.వేమన
28.గుర్రం జాషువా
29.సేవాలాల్ మహారాజ్
30.రఘుపతి వెంకట రత్నం నాయుడు
31.అల్లూరి సీతారామరాజు
32.సర్వారం ప్రభాకర్ రెడ్డి
33.త్రిపురనేణి రామస్వామి చౌదరి
34.కట్టమంచి రామలింగరెడ్డి
35.కుసుమ ధర్మన్న
36.అయోతి దాస్
37.బసవేశ్వరుడు
38.ఆలీ జవహర్ యూనివర్సిటీ ఫౌండర్ ఆజాం ఖాన్ మౌలాన
39.సెరాంపూర్ యూనివర్సిటీ ఫౌండర్
40.విలియం వార్డ్,విలియం కారీ,జాషువా మర్మాన్
41. స్వామి వివేకానంద
42 B.P. Mandal
43.Ramvilas Paswan

Jaipuley Jaibheem jaibharath

## సమాచార హక్కు పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



మంచిర్యాల జిల్లా: సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మరవేన కేశవులు ఆదేశాల మేరకు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. శనివారం ఈ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ భారతీ హెూళ్ళీ కేరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే దిశగా సమాచార హక్కు పరిరక్షణ సమితిసభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పిల్లి రాజు, కన్వీనర్ వైద్య శ్రీనివాస్, సభ్యులు మాదాసు వెంకటేశ్వర్లు, రామిళ్ల రాజేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



బోనకల్, జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని రావినూతల గ్రామ పంచాయతీ పరిధిలో 11,12 వార్డులలో రాష్ట్ర టి పీ సి సి. చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రావినూతల గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చేబ్రోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంటికొకరు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు రెండు లక్షల రూపాయలు ఉచిత భీమా సౌకర్యం కలదని,పేదలకు అండగా ఉండే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , కష్టపడే కార్యకర్తలకు తప్పక పార్టీ లో గుర్తింపు ఉంటుందని చెప్పడం జరిగింది. ఇంటి కొక్కరు కాంగ్రెస్ పార్టీ లో చేరండి మన ఆత్మ గౌరవాన్ని కాపాడండి అనే నినాదంతో ఎన్ రోలర్ కోలా వెంకటేశ్వర్లు సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వట్టికొండ కృష్ణయ్య ,చేబ్రోలు వెంకటేశ్వరరావు,కొండబోయిన వెంకటనర్సయ్య, కోలా వెంకటేశ్వర్లు, చేబ్రోలు మల్లికార్జున్ బంధం సైదులు, మండల కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్ జంగాల నాగరాజు మిరియాల నాగేశ్వర రావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలుతో దళితులకు ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ : ఆరేపల్లి రాజేందర్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో అత్యంత నిరుపేద వర్గాలైన దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధును రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు సూత్రప్రాయంగా అంగీకారాన్ని తెలపడమే కాక 1200 కోట్ల నిధుల విడుదలకు అంగీకరించడం దళితులపై ఆయనకున్న ప్రేమాభిమానాలను సూచిస్తుందన్నారు మాస్టర్ కీ(అంబేద్కర్) టీవి ఛానల్ డైరెక్టర్, టి ఆర్ ఎస్ నాయకులు, జాతీయ ఎస్ సి,ఎస్ టి మేధావుల ఫోరం అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్ అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితులకు దళిత బంధును కొన్ని నియోజకవర్గాలకే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం పట్ల దళితులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.త్వరలో ముఖ్యమంత్రి ని కలిసి దళితులందరి తరపున కృతజ్ఞతలు తెలపనున్నట్లు ఆయన అన్నారు.

## నూతన జెర్సీలను అందించిన వైరా సీఐ వసంత్ కుమార్



తల్లాడ, జనవరి 22 (ప్రజాపాలన న్యూస్):క్రీడాకారులు ఐక్యమత్యంతో వెలిగి క్రీడల్లో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని వైరా సీఐ వసంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తల్లాడలో వాలీబాల్ కోర్టులో తల్లాడకు చెందిన చల్లా వెంకటయ్య వితరణ అందించిన జెర్సీ (డ్రెస్సులను) సిఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ డ్రస్సులు అందించడానికి సహకారం అందించిన వెంకటయ్యను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు నీలం కిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కిరణ్ కోర్టుకు నెట్టు, వాలీబాల్ ను అందించారు. అనంతరం సీఐని వెంకటయ్య, కిరణ్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మొక్క సైదులు, పసుపులేటి ప్రసాద్, కృష్ణ, గోపాల్ రెడ్డి, మెహరాజ్, తోట సంపత్, వినోద్, దాదా, నరేష్, ఉపేందర్, నాగ, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఓనమాలు నేర్పిన గురువుకు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ



బోనకల్, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఎలగందుల రాజశేఖర్ మాతృమూర్తి సూర్యకాంతం అకాల మరణం చెందగా వారి పార్థివదేహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రావినూతల గ్రామ నివాసి గేల్లా సత్యనారాయణ తన స్వగ్రామమైన రావినూతల గ్రామానికి వచ్చి వారి భౌతిక కాయాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన గురువు తమ మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, జిల్లా నాయకులు నెల్లూరు కోటేశ్వరావు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఆన్‌లైన్ క్లాసులు

(మొదటి పేజీ తరువాయి)

ఇక ప్రభుత్వం జారీ చేసిన నోటీసులో 50 శాతం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాఠశాలలకు హాజరుకావాలని అధికారులు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం నష్టపోకూడదనే ఉద్దేశంతో ఆన్‌లైన్ క్లాసులకు సర్కారు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నవిషయం తెలిసిందే. ఇదిలా ఉంటే పొడగించిన సంక్రాంతి సెలవుల్లో జేఎన్‌టీయూ, ఉస్మానియా యూనివర్సిటీలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నవిషయం తెలిసిందే. అయితే తాజాగా పాఠశాల విద్యా విభాగం ఆన్‌లైన్ క్లాసుల వైపు మొగ్గు చూపింది. మరి ఇంటర్ తరగతుల విషయంలో బోర్డ్ ఎలాంటి ప్రకటన చేస్తుందో చూడాలి. ఇక కరోనా సెకండ్ వేవ్ అనంతరం ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి తరగతులను ప్రారంభించిన విషయం తెలిసిందే. విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారంభం కావడంతో సిలబస్‌ను 70 శాతానికి తగ్గించారు.

# అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు..!

(మొదటి పేజీ తరువాయి)

దళిత బంధు రక్షణ నిధి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోనే దళిత బంధు ఒక అద్భుతమైన పథకమని మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దళిత బందుకు రూ. 1200 కోట్ల కేటాయించామన్నారు. ఇప్పటికే రూ. 100 కోట్లను విడుదల చేసామని తెలిపారు. విడతల వారీగా మిగతా నిధుల విడుదల చేయనున్నట్లు తెలిపిన మంత్రి.. ఇప్పటికే, వాసాల మర్రి, హుజురాబాద్ లలో దళిత బంధు అమలు లో ఉందని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని చింతకాని మండలం, సూర్యాపేట జిల్లాలోని తిరుమల గిరి మండలం, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని చారగొండ మండలం, కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ మండలాల్లో కూడా అమలు చేస్తున్నామని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

# మధుసూదన్ ఆలోచన సరైనది కాదు

**విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి. శ్రీనివాస్.**




మంచిర్యాల బ్యూరో, జనవరి 23, ప్రజా పాలన :బిజెపి నాయకుడు తుల మధుసూదన్ ఆలోచన సరియైనది కాదని, ఆయన స్వార్ధ ప్రయోజనం ఆశించి ఫిర్యాదు చేస్తే మున్సిపల్ అధికారులు ఎలా నోటీసులు ఇస్థారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి. శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం మంచిర్యాల పట్టణం లోని సిపిఐ పార్టీ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకుడు తుల మధుసూదన్ సర్వే నంబర్ 422లో భూమి విషయంలో ఫిర్యాదు చేశారనే పేరుతో మున్సిపల్ అధికారులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారని అన్నారు. తప్పుడు ఆలోచన తో ఇచ్చిన పిర్యాదు వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 30 ఏళ్ళ క్రితం నిర్మించిన భవనంకు సంబంధించిన పట్టా మున్సిపల్ రికార్డుల్లో ఉందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూముల రక్షణ పేరుతో బ్లాక్ మెయిల్, వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా చేసుకుని అదికారులు నోటీసులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మధుసూదన్ చేసిన అక్రమ వసూళ్లను త్వరలో బహిర్గతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో న్యూడెమోక్రసీ నాయకులు లాల్ కుమార్, టి. శ్రీనివాస్, డి. బ్రహ్మానందం, తోకల తిరుపతి, జిల్లాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాండూరు శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ ను తాండూరు శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన క్యాలెండర్ ఆవిష్కరించారు ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ బాగుండటం దినపత్రిక క్యాలెండర్ క్యాలెండర్ మంచి ఉందని అందువల్ల పండుగలు అని అన్నారు అమాస పునాదులు గ్రహణాలు తెలుగు అని చెప్పారు క్యాలండరులో రావు కాలం ఇతర విజ్ఞాన విషయాలు ఉంటాయని చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ టిఆర్ఎస్ నాయకుడు నర్సింహారెడ్డి బాబు పాల్గొన్నారు .

## అనుమతులు లేని రేడిమిక్స్ ప్లాంట్స్ మూసివేత

ఇబ్రహీంపట్నం జనవరి తేది 22 ప్రజాపాలన ప్రతినిధి :ఆదిభట్ల మున్సిపల్




పరిధిలోని అనుమతులు లేని నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు హెచ్ఎండీఏ ఏపీఓ దామోదర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి. శనివారం రోజున మున్సిపల్ పరిధిలోని అనుమతులు లేని రెండు రేడిమిక్స్ కంపెనీలను ఎన్ ఫోర్స్ మెంట్ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. మంగళపల్లి పటేల్గూడ లోని సర్వే నెంబర్ 156, 157, 158 లో అనుమతులు లేని ఇజాస్ ఆర్ ఎంసీ రేడిమిక్స్, అల్ట్రా టెక్ రేడిమిక్స్ లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇలాంటి నిర్మాణాలు చేపట్టిన సహించేది లేదని తెలిపారు. నిర్మాణదారులు అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని అక్రమ నిర్మాణదారులను హెచ్చరించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల యజమానులకు నష్టదాయకంగా ఉంటుందని అన్నారు. అలాంటి నిర్మాణాలను కూల్చివేత తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాక్సిన్ల పట్ల విముఖత, సందేహాలు వీడాలి

**సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**



ప్రజా పాలన ప్రతినిధిబీమధిర: జనవరి 22:(శాస్త్రీయ ఆవిష్కరణలే కోవిడ్-19 ను తాత్కాలికంగా గాని శాశ్వతముగా గాని అరికట్టేందుకు ఉపయోగ పడతాయి అన్నారు సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. శనివారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు తద్వారా మాట్లాడుతూ కరోనా వైరుస్ తన రూపాలను పదేపదే మార్చుకోవటం వలన ప్రస్తుత ఇబ్బందులు ఎదురవు తున్నాయని అన్నారు. ఉదా హరణకు మశూచిక వ్యాధి కారక వైరస్ రూపం స్థిరంగా ఒకే రూపంలో ఉన్నందున దానికి సంభందించి ఇచ్చిన వాక్సిన్ (టీకా) వలన శాశ్వతంగా ఆ వ్యాధి అరికట్టబడినది మరల మరల రావడంలేదు అని తెలిపారు. కరోనా అనేది గతంలో మానవాళి ఎరుగని కొత్త రకం వైరస్ వల్ల సంభవిస్తు న్న వ్యాధి అన్నారు. ఏడాది క్రితం మానవుల్లో ఈ కొత్త వైరస్ వెలుగు చూసిన వెనువెంటనే శాస్త్ర వేత్తలు దాని జన్యు క్రమాన్ని కనుగొని అనేక రకాల టెక్నాలజీలను ఉపయోగించి నెల రోజుల్లోనే వైరస్ను అరికట్ట గలిగే వ్యాక్సిన్ రూపొందించారు. మామూలుగా అనేక సంవత్సరాలు పట్టే వ్యాక్సిన్‌పరీక్షలను ఏడాదిలోపుకు కుదించి డజనుకు పైగా వ్యాక్సిన్లను వినియోగంలోకి తీసుకువచ్చారు. మరోవైపు కరోనా చికిత్స విధానాలనూ, మందులను కూడా ఏడాదిలో పలే,అభివృద్ధి చేసి ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారు. ఇదంతా ఆధునిక వైద్యం వల్లనే సాధ్యమైంది అన్నారు. ఈ ఆధునిక వైద్యం అందరికీ అందించ గలిగితే కరోనాను నివారించడం సాధ్యమేనని అన్నారు. వైజ్ఞానికే ఆవిష్కరణ లే,గతంలో దారిచూపాయి ఇప్పుడుకూడా అవే ప్రజలకు రక్షణ అని అన్నారు. ప్రభు త్వాలు,మరింత ఆర్థిక కేటా యింపులు,సభ్య సమాజం వైజ్ఞానిక అవగాహనతో కూడిన మద్దతు శాస్త్రీయ పరిశోధన లకు,తోడ్పడాలన్నారు. భారత రాజ్యాంగం కూడా శాస్త్రీయ విజ్ఞానానికే ప్రథమ తాంబూలం నొసంగినదన్నారు. విజ్ఞాన శాస్త్రం ద్వారా శాస్రజ్ఞులు పదేపదే వారుచేస్తున్న ప్రయోగాలు,కనుగొనబడిన టీకాలు మందుల తయారీ ఈ ఆరోగ్య సంక్షోభొసందర్భంలో ఎనలేని మేలు చేస్తాయని అందరం గ్రహిద్దాము అని ప్రజావైద్యశాల డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు.

## యూపీలో పొత్తులు ప్రకటించిన ఒవైసీ

(మొదటి పేజీ తరువాయి)

ఎస్‌బీఎస్‌పీ సొంత నిర్ణయం తీసుకుని కూటమి నుంచి వైదొలిగిందని, అయితే ఎంఐఎం పటిష్టంగా ఉన్నందున 100 సీట్లలో పోటీ చేస్తామని ఒవైసీ చెప్పారు. ముస్లింల అభివృద్ధికి ఏ ఒక్క పార్టీ పని చేయలేదని ఆరోపించారు. ముస్లింలను అన్ని పార్టీలు ఓటు బ్యాంకుగానే చూశాయని, ఇదే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్తామని, ప్రజలే ఏ పార్టీతో వెళ్లాలనేది నిర్ణయించుకుంటున్నారని చెప్పారు. కాగా, యూపీలో 403 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10వ తేదీతో మొదలై మార్చి 7న జరిగే ఏడో విడత పోలింగ్‌తో ముగుస్తుంది. మార్చి 10న ఫలితాలు ప్రకటిస్తారు.

## దోరడ్ల వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కు హాజరైన టీఆర్ఎస్ నాయకులు



ఎర్రుపాలెం జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి:శఖునవీడు గ్రామానికి చెందిన దోరెడ్ల వెంకటేశ్వర్లు ఇటివల మరణించినారు. శనివారం రోజున ఆయన దిశదిన ఖర్మకు హజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కలిగించి వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండ దండలు ఎప్పుడు ఉంటాయి అని మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ చావా రామక్రిష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో శఖునవీడు సర్పంచి యరమల భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సురనేని రామకోటయ్య, చిన్నం వెంకటేశ్వర్ల, దోరెడ్ల సత్యనారాయణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్రేపల్లిలో గ్రామదేవతలకు ప్రత్యేక బోనాలు

**5వ వార్డు కౌన్సిలర్ పలుగుట్ట ప్రవళిక కృష్ణ**



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజా పాలన : గ్రామ ప్రజలు పాడి పశువులతో ఆయురారోగ్యాలు వర్ధిల్లేందుకు గ్రామ దేవతలకు ప్రత్యేక బోనాల జాతర నిర్వహిస్తారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు చెందిన కొత్రేపల్లి గ్రామంలో వార్డు కౌన్సిలర్ పలుగుట్ట ప్రవళిక కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 150 బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. మైసమ్మ, కొత్తగా నిర్మించిన మాత గుడులకు బౌనాలు తీసి ప్రత్యేక నైవేద్యము అర్పించి గ్రామాన్ని చల్లగా చూడాలని మొక్కుకుంటారు. గ్రామ ప్రజలను ఎలాంటి పీడ రోగాల బారిన పడకుండా రక్షించాలని వేడుకుంటారు. ఏకంగా తయారుచేసిన బోనాల లో గ్రామ దేవతలకు పిండివంటలు నైవేద్యాన్ని అర్పిస్తారు. ఇంటికి ఒకటి బోనము చొప్పున తయారుచేసుకుని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఊరేగింపులో భాగంగా పోతురాజుల విన్యాసాలు డప్పు వాయిద్యాలతో యువత కేరింతలు మిన్నంటుతాయి. బోనాలన్నీ గ్రామదేవతల ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణ చేసి నైవేద్యం అర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

## భూ భాదితులకు న్యాయంజరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం



ఇబ్రహీంపట్నం జనవరి తేది 22 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు భూ బాధితులకు న్యాయం జరగాలని బీజేపీ పత్రికా సమావేశం మండల అధ్యక్షులు దండే శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి పాల్గొనగా, ఇబ్రహీంపట్నం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఎలిమినేడు రైతుల వద్ద నుంచి ప్రభుత్వం స్వీకరిస్తున్న భూసేకరణ విధానంలో అవకతవకలు జరుగుతున్నాయని అన్యాయంగా నిరుపేద రైతుల అయినా ఎలిమినేడు గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎమ్మార్వో, ఆర్డీవో తదితర కార్యాలయాల చుట్టూ తిరగలేక రైతులు అవస్థలు పడుతున్నారు. తెలంగాణ భూసేకరణ ఈ విధానంలో ఏఏ హక్కులు భూ బాధితులకు ఉంటాయో ఎలిమినేడు బాధితులకు కూడా అదే హక్కులు కల్పించి వారికి న్యాయం చేయాలన్నారు. భూమిని కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం తో పాటు 3 వందల గజాల ప్లాటు ఇవ్వాలని, ఒపిటి లో పడ్డ రైతులకు కూడా సరైన న్యాయం చేయాలని బీజేపీ అంటేనే బీద జనుల పార్టీ అని ఎలిమినేడు బాధితులకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటూ పోరాడుతామని ప్రతి చివరి గుంట డబ్బులు న్యాయంగా రైతు ఖాతాలో జమ అయ్యేవరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేడు అన్నైడ్ భూ బాధిత సంఘం అధ్యక్షులు బుస్సా శ్రీకాంత్ రెడ్డి,కార్యదర్శి విజయేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి,మండల కిసాన్మోర్చా విట్టల్ రెడ్డి,మండల ఎస్సి మోర్చా ఓబులన్న,బిజెపి ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, వేణుగోపాల్రెడ్డి బిజెపి విఠల్ రెడ్డి, బాబు, శేకర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సి,ఎస్ టి విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

**తెలంగాణ ఎస్ సి,ఎస్ టి కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్**




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్ సి,ఎస్ టి విద్యార్థులకు 50 కోట్ల రూపాయలతో విద్యా,ఉపాధి అవకాశాలకై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు తెలంగాణ ఎస్ సి,ఎస్ టి కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్. అమీర్ పేట్ లో టెక్ నాలెడ్జ్ సంస్థ డైరెక్టర్ దండు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ సి,ఎస్ టి విద్యార్థులకు నిర్వహిస్తున్న క్యాంపస్ ట్రైనింగ్ ప్రోగ్రాం వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుపేద వర్గాలైన ఎస్ సి,ఎస్ టి ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పూర్తయి టెక్ నాలెడ్జ్ ద్వారా ట్రైనింగ్ తీసుకొని వివిధ కంపెనీలలో రిక్రూట్ అయిన ఎస్ సి,ఎస్ టి విద్యార్థుల కు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తెలంగాణ ఎస్ సి,ఎస్ టి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఆనంద్,రమేశ్, టెక్ నాలెడ్జ్ సంస్థ నిర్వాహకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిలోకొచ్చి అనవసర రాద్ధాంతం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి: పట్టాదారు ఆకుల ఆనంద్ కుమార్



ఇబ్రహీంపట్నం జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలంలోని చర్ల పటేల్ గూడా గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో పెద్ద చెరువు ప్రక్కన గల ఎఫ్టిఎల్ భూములలో కొంత కాలంగా వివాదం కొనసాగుతోంది. వివరాల్లోకి వెళితే లేక్ విల్లా వెంచర్లో తాము ఎన్నో ఏళ్ల కిందట పాట్లు కొనుగోలు చేశామని,ఈ భూమి మా భూమి అని కొందరు ఆరోపిస్తున్నారు.కానీ వాళ్ల సర్వే నంబర్లు వేరుగా ఉండడం మరియు ఎఫ్టిఎల్ పరిధిలో ప్లాట్లు చేసి అమ్మడం విడ్డూరం, వివాదాస్పదంగా మారింది.అనంతరం పట్టాదారు ఆకుల ఆనంద్ మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం తాము ఈ భూమిని ప్రభుత్వ రికార్డు ప్రకారం ఉన్న పట్టాదారు తంబళ్లపల్లి రమ, కృపాకర్ రెడ్డి ల వద్ద నలుగురు వ్యక్తులము కలిసి కొనడం, రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవడం జరిగిందని, కాని ప్రస్తుతం కొంతమంది వచ్చి,ఇక్కడ ప్లాట్లు కొన్నామని రాద్ధాంతం చేయడం తమను ఆశ్చర్యానికి గురిచేస్తోందని ఆరోపించారు.కానీ ముఖ్యంగా మా సర్వే నంబర్లు 1391,1393 .ఇందులో 1393 సర్వేనెంబర్లో జె బాల్రాజ్ 26.5 గుంటలు, పి అంజయ్య 26.5 గుంటలు మరియు 1391 సర్వేనెంబర్లో ఆకుల ఆనంద్ ఎకరా 3 గుంటలు,భర్తకి జగన్నాథం ఎకరా 3 గుంటలు కొనుగోలు చేశాము. కానీ అవతల వ్యక్తుల వారి సర్వే నంబర్లు మా భూమి కి సంబంధం లేకుండా 432,1370 లుగా వేరేగా ఉన్నాయి.వాళ్ల యొక్క భూమి ఇక్కడ లేదు,వాళ్ల సర్వే నంబరు ఇది కాదు.ఈ సర్వే నంబర్ కు వాళ్ళ భూమి సర్వే నంబర్ అస్సలు సంబంధమే లేదు.అయినా కానీ మా భూమి మా ఈ సర్వే నెంబర్లలో ఉన్నకూడా, ఈ భూమి మాదేనని దౌర్జన్యంగా మా వద్దకు వచ్చి రాద్ధాంతం చేయడం,మా భూమిని చదును చేస్తుంటే ఆపడం, అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అందువల్ల ప్రభుత్వ అధికారులు డాక్యుమెంట్లు పూర్తిగా పరిశీలించి అన్యాయం జరగకుండా,భూమి వద్దకు రాకుండా చూడాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సర్వే నంబర్లలో గత ఎన్నో సంవత్సరాలుగా మాకు విక్రయించిన భూ యజమానుల పేర్లు రికార్డులో మరియు ధరణి పోర్టల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని,తమకు న్యాయం చేయాలని,లేదంటే న్యాయపోరాటానికి కూడా సిద్ధమని తెలిపారు.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టాలి



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : మునిసిపల్ బడ్జెట్ ఏ జెండా కాపీల పై తన సంతకం లేకుండానే మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టాలని మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న విలేఖర్ల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు శనివారం వాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆవె మాట్లాడుతూ తన సంతకం లేకుండానే బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదించాలని ఆవేదన వ్యక్తం చేశారు సమావేశంలో వాయిదా వేయాలని తాను నోటీసు ఇచ్చినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నర్సింలు మాట్లాడుతూ అనేక విధాలుగా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోతే ఎమ్మెల్యే ఇలాంటి అభివృద్ధి నిధులు కేటాయించకుండా తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ అనేక రకాలుగా అతను ఎమ్మెల్యే వర్గం అభివృద్ధి కాకుండా తమను అడ్డుకుంటుందని అన్నారు మున్సిపల్ చైర్మన్ సంతకం లేకుండానే బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు కౌన్సిలర్ శోభారాణి ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రజా రజాక్ తదితరులు పాల్గొన్నారు .

## కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి**

మేడిపల్లి, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ డివిజన్లోని సౌత్ స్వరూప్ నగర్లోని శ్రీ కరిగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం వెళ్ళే దారిలో గల కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధికారులకు సూచించారు.



శనివారం నాడు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి కల్వర్టు పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కల్వర్టు పనులకు అడ్డుగా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ వాటర్ పైప్లైన్ అడ్డుగా ఉండడంతో జలమండలి అధికారులకు తగిన సూచనలు ఇస్తూ , త్వరలో కల్వర్టు బ్రిడ్జ్ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ జలమండలి అధికారులు శ్రీధర్ రెడ్డి ,సత్యనారాయణ, కాంట్రాక్టర్ మడపు సురేందర్ రెడ్డి , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్ ,కాటేపల్లీ రవీందర్ రెడ్డి, లేతఆకుల రఘుపతి రెడ్డి, ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాస్క సుధాకర్, బీసీ సెల్ ప్రెసిడెంట్ గోరికే ఐలేష్ ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చిలుకూరి శ్రీకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు అరటికాయల వంశీ ముదిరాజ్, స్వీట్ హౌస్ రాజు, ఎండి జహంగీర్, వెంకట్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, సల్ల సందీప్ రెడ్డి, నాగిరెడ్డి , ప్రభాకర్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం



తల్లాడ జనవరి 22ప్రజాపాలన : సోమవారం ఉదయం 10.30 గంటలకు తల్లాడ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు హాజరుకానున్నారు కావున మండల పరిధిలో గల సంబంధిత శాఖల అధికారులు, అనధికారులు,సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిదిలు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు

## స్వీయ వృత్తి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజా పాలన : స్వీయ వృత్తి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా గిరిజనశాఖ వారు అందజేస్తున్న కార్పొరేషన్ లోన్స్ కు దరఖాస్తు చేసుకున్న వారిలో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్స్ ద్వారా లబ్ధి పొందేవారు కచ్చితంగా యూనిట్ ను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. దరఖాస్తుదారులకు డ్రిప్ ఇరిగేషన్, రూటవేటర్, బ్యాంగిల్ స్టోర్, స్పింకర్లు, మేకలు, గేదెలు మొదలైన యూనిట్ ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ, శివారెడ్డి పేట్ పిఏసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యం రెడ్డి, ఎంపిడిఓ మలుగ సత్యయ్య, ఎంపిఓ నాగరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి"

**జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి**

**జిల్లా కేంద్రం లో జాబ్ మేళా**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 22(ప్రజాపాలన,ప్రతిధి: జిల్లాలోని నిరుద్యోగ యువత అందివచ్చిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్ ఉపాధి కల్పన శాఖ, సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందరినీ దృష్టిలో ఉంచుకుని ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే పలు కంపెనీలను సంప్రదించినట్లు వివరించారు. ప్రస్తుత జాబ్ మేళా లో ఉద్యోగం కొందరి వారు నిరుత్సాహం చెందకూడదని అన్నారు. ఎంపికైన వారికి నైపుణ్య అభివృద్ధి కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారని, దానిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కంపెనీలలో తమకంటూ ఒక స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ సురేందర్, రవి కృష్ణ, టిఎస్ఎస్ఈ, అనిల్ కుమార్, సంస్థ సభ్యులు దీపక్,జీవన్, హఫీజ్,దినేష్, తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 23, జనవరి 2022

# ఎన్నికల లబ్ధికే చమురు ధరల స్తంభన...

మార్చి ఏడవ తేదీన ఎన్నికల చివరి దశ ముగుస్తుంది. అంటే ఆ రోజు వరకు అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఎలా ఉన్నా అప్పటి వరకు ఇప్పుడున్న ధరలే కొనసాగుతాయి. ఆ తరువాతే అసలు కథ మొదలౌతుంది. నవంబరు 4 – మార్చి 7వ తేదీ మధ్య జరిగిన లావాదేవీల లెక్కలు చూసుకున్నపుడు వచ్చిన లాభం హరించుకుపోయి నష్టం ఉందనుకోండి. ఆ మేరకు ధరలు పెంచి లోటు మొత్తాన్ని కంపెనీలు పూడ్చుకుంటాయి. ఈలోగా బిజెపి తన ప్రచారం తాను చేసుకుంటుంది. కంపెనీలకు వచ్చే ఆర్థిక నష్టం ఏమీ ఉండదు. 'మాది మిగతా పార్టీలకు భిన్నం' అని బిజెపి చెప్పింది నిజమేననుకున్నారు చాలా మంది. క్రమంగా మా మీద అలాంటి భ్రమలేవీ పెట్టుకోవద్దని బిజెపి తన చర్యల ద్వారా పదే పదే జనాలకు చెబుతోంది. అందుకు తాజా ఉదాహరణే చమురు ధరల స్తంభన. నవంబరు నాలుగవ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు దేశంలో చమురు ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. తరువాత కూడా మార్చి ఏడవ తేదీ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ చివరి దశ ముగిసే వరకు ఇదే స్థితి కొనసాగుతుంది. ఇలా చెబుతున్నామంటే జోశ్యం కాదు. ఆచరణ ప్రాతిపదిక ఉంది. ఒక్కసారి గతాన్ని గుర్తు చేసుకోండి. 2021 ఫిబ్రవరి 27 నుంచి మార్చి 23 వరకు రూ.91.17, మరుసటి రోజు రూ.90.99, 25 నుంచి 29 వరకు పెట్రోలు రేటు రూ.90.78, మరుసటి రోజు నుంచి ఏప్రిల్ 14 వరకు రూ.90.56, ఆ మరుసటి రోజు నుంచి మే మూడవ తేదీ వరకు రూ.90.40. ఇదంతా ఐదు రాష్ట్రాల ఎన్నికల అచ్చే దిన్‌లో జరిగింది. ఈ కాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఎలా ఉన్నాయి ? ఫిబ్రవరి 28 రోజుల్లో చమురు ధరలను 17 సార్లు సవరించారు. ఆ నెలలో ముడి చమురు మనం కొనుగోలు చేస్తున్నది పీపా ధర నెల సగటున 61.22 డాలర్లుంది. మార్చి నెలలో 64.73 డాలర్లకు పెరిగినా ధర ఫిబ్రవరి 27 నుంచి మార్చి 23 వరకు ఒకే ధర (రూ.91.17). ఆ తరువాత ఇంకా తగ్గింది. ఏప్రిల్ నెలలో ముడి చమురు సగటు ధర 63.40 డాలర్లు. మార్చి నెల కంటే ఏప్రిల్‌లో తగ్గింది 1.33 డాలర్లు, దాన్ని వినియోగదారులకు బదలాయించారు గనుక లీటరుకు 38 పైసలు తగ్గించారనుకుందాం? మరి ఫిబ్రవరి–మార్చి నెలల మధ్య పీపా ధరలో 3.51 డాలర్ల పెరుగుదల ఉంటే ధరలను స్థిరంగా ఉంచటం ఎలా సాధ్యమైనట్లు? ఇవి ఐదు రాష్ట్రాల ఎన్నికల అచ్చే దినాలు అన్నది స్పష్టం.

ఇప్పుడు జరగనున్న మరో ఐదు రాష్ట్రాల అచ్చే దిన్ సంగతి చూద్దాం. ఉప ఎన్నికల్లో తగిలిన ఎదురు దెబ్బలతో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు మీద ఐదు, డీజిలు మీద పది చొప్పున పన్నులు తగ్గించినట్లు ప్రకటించింది. బిజెపి పాలిత రాష్ట్రాలు నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకొని వ్యాట్‌ను తగ్గించాయి. జరుగుతున్నదేమిటి? అక్టోబరు ఒకటి నుంచి నవంబరు 3వరకు 34 రోజుల్లో 28 సార్లు సవరించారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలసిస్ (పిపిఎసి) సమాచారం ప్రకారం సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు 27 వరకు సగటున పీపా ముడి చమురు దిగుమతి ధర 81.54 డాలర్లు, అక్టోబరు 28 నుంచి నవంబరు 26 వరకు 81.51 కాగా నవంబరు 27 నుంచి డిసెంబరు 29 వరకు 72.93 డాలర్లకు తగ్గింది. దీపావళి ధమాకా పేరుతో కేంద్రం, రాష్ట్రాలు తగ్గించిన పన్నుల మేరకు తప్ప చమురు కంపెనీలు నవంబరు నాలుగవ తేదీ నుంచి ఇది రాసిన జనవరి 20 వరకు 75 రోజులుగా తమ ధరలను ఎందుకు సవరించలేదు? వాటికి పన్నులతో సంబంధం లేదు కదా? ముడి చమురు ధరలు పెరిగితే పెంచుతాం తగ్గితే దించుతాం అని చెప్పిన విధానం ఏమైంది? పాలకులు కంపెనీలను ఎందుకు ప్రశ్నించటం లేదు? సమాధానం చెప్పే జవాబుదారీ తనం ఉందా? అసలు కథేమిటి ? అక్టోబరు 25న గరిష్టంగా మన ముడి చమురు కొనుగోలు ధర పీపా 84.77 డాలర్లను తాకింది. తరువాత క్రమంగా పడిపోతూ డిసెంబరు నాలుగున 69.52 డాలర్లకు తగ్గింది. పదిహేను డాలర్లు తగ్గినా చమురు ధరలు పైసా తగ్గించలేదు. డిసెంబరు సగటు ధర ముందే చెప్పుకున్నట్లు 72.93 డాలర్లు. చంబల్ బందిపోట్లు ధనికులను మాత్రమే దోచుకొనే వారు. ప్రభుత్వం ఎవరినీ వదలటం లేదు, అంతకంటే పెద్ద దోపిడీ సాగుతోందా లేదా? ప్రభుత్వరంగ సంస్థలదే మార్కెట్‌లో ప్రధాన వాటా అయినా నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన తరువాత రిలయన్స్ బంకులు కొన్ని తిరిగి తెరుచుకున్నాయి. ప్రభుత్వ ధరలనే అవీ వసూలు చేస్తున్నాయి. ముడి చమురు ధర తగ్గిన మేరకు అదేమీ తగ్గించలేదు. ప్రభుత్వ విధానం దానికి లాభాల పంట పండిస్తున్నపుడు వాటిలో కొంత మొత్తాన్ని ఎన్నికల బాండ్లు, ఇతర రూపాల్లో బిజెపి కి అప్పగిస్తుంది గానీ జనాలకు ఎందుకు తగ్గిస్తుంది. రిలయన్స్ ప్రైవేటు కంపెనీ కనుక అలా చేస్తుంది అనుకుందాం. మరి ప్రభుత్వ కంపెనీలు ? ఐదు రాష్ట్రాల ఎన్నికల తరుణంలో నెలల తరబడి ధరలను సవరించకుండా తనకు సానుకూలతను సృష్టించేందుకు గాను బిజెపి ప్రయత్నిస్తోంది. దీనివలన ఇతర సరకుల ధరలు కూడా తాత్కాలికంగా కొంత మేరకు అదుపులో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఐదు, పది రూపాయల మేరకు భారం తగ్గించిన తరువాత ముడి చమురు ధరలు తగ్గాయి. ఆ మేరకు జనానికి తగ్గించలేదు. డిసెంబరు ఐదు నుంచి ముడి చమురు ధరలు మనం దిగుమతి చేసుకొనేది జనవరి 18 వరకు 69.52 డాలర్ల నుంచి 87.36కు పెరిగింది. నరేంద్ర మోడీ ఏలుబడిలో ఇది సరికొత్త రికార్డు. జనవరి 21వ తేదీన బ్రెంట్ రకం ముడి చమురు ధర 87.81 డాలర్లకు చేరింది, త్వరలో వంద డాలర్లకు చేరవచ్చని అంచనా. అక్టోబరు 25న మన దిగుమతి రకం 84.77 డాలర్లు ఒక రికార్డు. ఇప్పుడు ఆ రికార్డును బద్దలు కొట్టింది. ఐనా ధరలు పెంచలేదు. మార్చి ఏడవ తేదీన ఎన్నికల చివరి దశ ముగుస్తుంది. అంటే ఆ రోజు వరకు అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఎలా ఉన్నా అప్పటి వరకు ఇప్పుడున్న ధరలే కొనసాగుతాయి. ఆ తరువాతే అసలు కథ మొదలౌతుంది. నవంబరు 4–మార్చి ఏడవ తేదీ మధ్య జరిగిన లావాదేవీల లెక్కలు చూసుకున్నపుడు వచ్చిన లాభం హరించుకుపోయి నష్టం ఉందనుకోండి. ఆమేరకు ధరలు పెంచి లోటు మొత్తాన్ని కంపెనీలు పూడ్చుకుంటాయి. ఈలోగా బిజెపి తన ప్రచారం తాను చేసుకుంటుంది. కంపెనీలకు వచ్చే ఆర్థిక నష్టం ఏమీ ఉండదు. అధికార పార్టీలపై వ్యతిరేకత పెరగటానికి ధరల పెరుగుదల ఒక కారణం మాత్రమే. అది ఒక్క చమురు ధరల మీదనే ఆధారపడి ఉండదు. అందువలన వాటిని నియంత్రించి జనాలను మాయ చేయ చూసినా....వ్రతం చెడ్డా ఫలం దక్కనట్లు బిజెపికి ఎదురు దెబ్బలు తగలవచ్చు.

# రష్యాతో కయ్యానికి కాలు దువ్వుతున్న అమెరికా



రష్యాకు, ఉక్రెయిన్‌కు మధ్య విభేదాలు ఉంటే వాటిని ఎలా పరిష్కరించుకోవాలో ఆ రెండు దేశాలు చూసుకుంటాయి. మధ్యలో అమెరికా జోక్యమేమిటి? ఉక్రెయిన్‌కు రక్షణ కల్పించే పేరుతో నాటో బలగాలు తమ పెరటి దాకా చొచ్చుకొస్తుంటే రష్యా చేతులు ముడుచుకు కూర్చోవాలా? ఎక్కడి నుంచో అమెరికా తన బలగాలను తీసుకొచ్చి రష్యా చుట్టూ మోహరిస్తే అది తప్పు కాదు. రష్యా తన సరిహద్దులకు సేనలను పంపితే అది తప్పట! ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న సైనిక దూకుడుకు చెక్ పెట్టాల్సిన అవసరమెంతైనా ఉంది. అమెరికా, దాని యూరోపియన్ మిత్రులు ఉక్రెయిన్‌ను వేదికగా చేసుకుని రష్యాతో కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. వాటి మాటలు, చేతలు రష్యాతో ప్రకటిత లేదా అప్రకటిత యుద్ధానికి దారితీసేలా ఉన్నాయి. న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్టు వంటి సామ్రాజ్యవాద అనుకూల ప్రచార బాకాలు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. రష్యాను యుద్ధోన్మాదిగా, దురాక్రమణ దారుగా చిత్రించేందుకు అవి తమ వద్ద ఉన్న టక్కుటమార విద్యలన్నిటిని ప్రదర్శిస్తున్నాయి. గత మూడు దశాబ్దాలుగా దురాక్రమణకు పాల్పడుతున్నది, ప్రపంచంపై మతిమాలిన యుద్ధాలను రుద్దుతున్నది అమెరికానే. ప్రస్తుతం రష్యాకు తూర్పున ఉన్న 800 మైళ్ల సరిహద్దు పొడవునా నాటో బలగాలను మోహరించి కవ్వింపు చర్యలకు దిగుతున్నదీ ఈ అగ్రరాజ్యమే. ఒకవైపు ఇటువంటి యుద్ధోన్మాదాన్ని సాగిస్తూ, మరో వైపు రష్యానే ఈ ఉద్రిక్తతలకు కారణమన్నట్లు పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నది. ఇరాక్‌పై దండెత్తడానికి ముందు సద్దాం హుస్సేన్ వద్ద సామూహిక మారణాయుధాలు పెద్దయెత్తున పోగుపడి ఉన్నాయని అమెరికా, దాని మిత్ర దేశాలు ఇలానే తప్పుడు ప్రచారం చేశాయి. ఆ పేరుతో సద్దాంను ఉరి తీసి, ఆ దేశాన్ని సర్వనాశనం చేశాయి. అంతకుముందు బోస్నియా, సెర్బియాల్లో జోక్యం చేసుకుని బాంబు దాడులు చేశాయి. 2001లో ఆఫ్ఘనిస్తాన్‌లో, 2009లో సోమాలియాలో సైనిక చర్యకు పాల్పడ్డాయి. 2011లో లిబియా ప్రభుత్వాన్ని కూల్చివేసి, ఆ దేశ అధ్యక్షుడు కల్నల్ గడాఫీని పట్టుకుని కాల్చిచంపాయి. సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అమెరికా పెద్దయెత్తున వైమానిక దాడులకు పాల్పడింది. సిరియాకు అండగా రష్యా నిలవడంతో దాని ఆటలు సాగలేదు. సోవియట్ యూనియన్ పతనం తరువాత తనకు ఎదురే లేదని విర్రవీగిన అమెరికన్ సామ్రాజ్యవాదం ఆఫ్ఘనిస్తాన్ నుంచి అవమానకరమైన రీతిలో నిష్క్రమించాల్సి వచ్చింది, ఈ పరిస్థితుల్లో ప్రపంచాధిపత్యాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు నాటో దళాల విస్తరణకు పూనుకుంది. దీనిలో భాగంగానే ఉక్రెయిన్ సంక్షోభాన్ని ఆసరా చేసుకుని రష్యాను దెబ్బతీసేందుకు పావులు కదుపుతోంది. రష్యాకు, ఉక్రెయిన్‌కు మధ్య విభేదాలు ఉంటే వాటిని ఎలా పరిష్కరించుకోవాలో ఆ రెండు దేశాలు చూసుకుంటాయి. మధ్యలో అమెరికా జోక్యమేమిటి? ఉక్రెయిన్‌కు రక్షణ కల్పించే పేరుతో నాటో బలగాలు తమ పెరటి దాకా చొచ్చుకొస్తుంటే రష్యా చేతులు ముడుచుకు కూర్చోవాలా? ఎక్కడి నుంచో అమెరికా తన బలగాలను తీసుకొచ్చి రష్యా చుట్టూ మోహరిస్తే అది తప్పు కాదు. రష్యా తన సరిహద్దులకు సేనలను పంపితే అది తప్పట! ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న సైనిక దూకుడుకు చెక్ పెట్టాల్సిన అవసరమెంతైనా ఉంది. అమెరికన్ బహుళజాతి కంపెనీల మార్కెట్ విస్తరణకు, సూపర్ లాభాలకు చైనా, రష్యాలు తనకు పెద్ద అడ్డంకిగా మారాయని అగ్రరాజ్యం భావిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇదే విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు. ఆయన పెంటగాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, అమెరికాకు రష్యా, చైనా ఈ రెండు దేశాల నుంచే ముప్పు పొంచివుందని, వీటిని ఓడించేందుకు పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధం కావాలని, ఆ యుద్ధంలో అమెరికా అజేయమైన శక్తిగా తిరిగిరావాలని ఉద్బోధించాడు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఇదే వైఖరిని కొనసాగిస్తూ వచ్చాయి. చైనాను దెబ్బ తీయడానికి ఇండో పసిఫిక్ ప్రాంతంలో క్వాడ్ కూటమి (అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, జపాన్) ఏర్పాటు చేసిన అమెరికా, రష్యాకు వ్యతిరేకంగా మధ్య ఆసియాలో మరో క్వాడ్‌ను ఏర్పాటు చేసింది. చైనాను బెదిరించేందుకు దక్షిణ కొరియాలో థాడ్ వంటి అధునాతన క్షిపణి వ్యవస్థను నెలకొల్పింది. చైనాకు పశ్చిమవైపు ముఖద్వారంగా ఉన్న షింజియాంగ్‌లో చిచ్చు రేపే యత్నం చేసింది. మరో వైపు రష్యాను దెబ్బ కొట్టేందుకు నాటోను ముందుకు తెస్తున్నది. ఐరోపాలోని రష్యా సరిహద్దుల పొడవునా భారీగా నాటో దళాలను మోహరించి, నల్ల సముద్ర పరీవాహక ప్రాంతంలోని టర్కీ, బల్గేరియా, రుమేనియాలను, బాల్టిక్ తీరంలోని లాత్వియా, ఎస్తోనియా, లిథువేనియా, పోలండ్‌లను నాటో సైనిక కూటమిలో భాగస్వాములుగా చేర్చుకుని రష్యాకు వ్యతిరేకంగా నిలబెట్టే యత్నం చేస్తున్నది.

సోవియట్ యూనియన్ పతనమైనప్పుడు రష్యాతో కుదుర్చుకున్న ఒప్పందంలో నాటోను ఒక్క అంగుళం కూడా తూర్పు వైపు విస్తరించబోమని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఏడు దేశాలను కొత్తగా ఈ కూటమిలో చేర్చుకుంది. తన మాట వినని బెలారస్‌లోని లుకషెంకో ప్రభుత్వాన్ని అస్థిరత్వ పాల్జేసేందుకు అమెరికా కుట్ర పన్నింది. 2019లో ఎన్నికల తరువాత లుకషెంకోకు వ్యతిరేకంగా పెద్దయెత్తున నిరసనలను రెచ్చగొట్టడంలో అమెరికా పాత్ర ఉంది. తాజాగా కజకిస్తాన్ లోనూ అటువంటి యత్నమే చేసింది. రష్యా వెంటనే కలుగజేసుకుని ఆ కుట్రలను తిప్పికొట్టింది. ఉక్రెయిన్ విషయానికొస్తే 2011 ఎన్నికల్లో సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వం అక్కడ ఓడిపోయింది. ఆ ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం కోసం అమెరికా నిధులు ఇచ్చి ప్రజల్లో ఉన్న అసంతృప్తిని రెచ్చగొట్టింది. చివరికి 2014లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు యుకోవిచ్ ప్రభుత్వాన్ని పడగొట్టి తనకు అనుకూలమైన ప్రభుత్వం ఏర్పడేలా చూసుకుంది. అప్పటి నుంచి అమెరికా, రష్యా మధ్య విభేదాలు మరింతగా ముదిరాయి. రష్యా చుట్టూ అమెరికా సైనిక వలయాన్ని బిగించనారంభించడంతో రష్యా కూడా సరిహద్దుల్లో రక్షణ చర్యలను ముమ్మరం చేసింది. రష్యా ప్రపంచంలోనే అతి పెద్ద భూభాగం కలిగిన దేశం. ఉత్తరాన ఆర్కిటిక్ ప్రాంతం నుంచి సుదూర తూర్పు పసిఫిక్ ప్రాంతం దాకా విస్తరించిఉండేది. రష్యాలో ప్రధాన భూభాగం అంతా మైదానాల మధ్య ఉంది. పశ్చిమాన యూరప్ నుంచి రష్యాపై దండెత్తితే వాటిని ఆపడానికి ఎలాంటి సహజ సిద్ధమైన రక్షణ కుడ్యాలు లేవు. గత రెండు శతాబ్దాల్లో రెండు విధ్వంసకర యుద్ధాలను ఎదుర్కొంది. 1812లో నెపోలియన్, 1941లో నాజీ హిట్లర్ రష్యాపై దండెత్తారు. ఆ యుద్ధాలలో రష్యా విజయం సాధించినప్పటికీ అపారమైన ప్రాణ నష్టాన్ని చవిచూసింది. నాజీలతో యుద్ధంలో 2.7 కోట్ల మంది రష్యన్లు ఆనాడు ప్రాణత్యాగం చేయాల్సి వచ్చింది. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రష్యా మరింత అప్రమత్తమైంది. నల్ల సముద్రానికి ఉత్తరాన ఉక్రెయిన్‌లో భాగంగా ఉన్న క్రిమియా ద్వీపకల్ప ప్రాంతాన్ని స్వతంత్ర రిపబ్లిక్‌గా గుర్తిస్తూ 2014 ఫిబ్రవరిలో రష్యా అధ్యక్షుడు పుతిన్ డిక్రీ జారీ చేశారు. దీనిని రష్యా దురాక్రమణగా అమెరికా, యూరోపియన్ దేశాలు గగ్గోలు పెట్టాయి. కానీ ఎక్కువ దేశాలు క్రిమియాను రష్యా ఫెడరేషన్‌లో భాగంగానే పరిగణిస్తున్నాయి. క్రిమియాలోని అత్యధిక ప్రజానీకం తాము రష్యాతో ఉండాలని కోరుకున్నారు. దీనిపై నిర్వహించిన రిఫరెండమ్‌లో 85 శాతం మంది పాల్గొనగా 96.9 శాతం మంది రష్యాతో ఉండడానికే మొగ్గు చూపారు. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నానికి సారథ్యం వహించిన మిఖాయిల్ గోర్బచేవ్ సైతం ఇది క్రిమియా ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. పద్దెనిమిదవ శతాబ్దంలో జార్ చక్రవర్తి పాలనలో ఉండగా రష్యాలో భాగంగా క్రిమియా ఉండేది. స్టాలిన్ మరణం అనంతరం 1954లో ఈ ప్రాంతం మాజీ సోవియట్ యూనియన్‌లో రిపబ్లిక్‌గా ఉన్న ఉక్రెయిన్‌కు బదిలీ చేయబడింది. క్రిమియాలో మెజారిటీ ప్రజలు రష్యన్ భాషనే మాట్లాడతారు, రష్యాతో బలమైన సాంస్కృతిక బంధం ఉన్నది. రష్యన్ రూబుల్‌నే రెండవ కరెన్సీగా వినియోగిస్తారు. క్రిమియా ప్రజల అభీష్టం మేరకు జరిగిన ఈ విలీనాన్ని అక్రమం అని వాదిస్తున్న అమెరికా, దాని మిత్రదేశాలు, మరి యుగోస్లావియా నుంచి క్రొయేషియాను, సెర్బియా నుంచి కొసావోను ఏ ప్రాతిపదికన విడగొట్టాయో సెలవిస్తే బాగుంటుంది. రష్యా సరిహద్దుల్లో నాటో దళాలను, యుద్ధ శకటాలను మోహరించి రెగ్యులర్‌గా మిలిటరీ కవాతులు నిర్వహిస్తూ ఆ దేశాన్ని యుద్ధంలోకి లాగాలని చూస్తున్న అమెరికా పన్నాగం ప్రపంచ శాంతికే ప్రమాదం. ఈ పరిస్థితుల్లో యుద్ధాన్ని నివారించేందుకు అంతర్జాతీయ కార్మికవర్గం, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముంది.

# ఎన్నాళ్లీ మూఢ నమ్మకాలు ?

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందని రోజుల్లో ప్రజలు మూఢ విశ్వాసాలు కలిగి ఉన్నారంటే అర్ధం చేసుకోవచ్చు. అనేకమంది శాస్త్రవేత్తల కృషి ఫలితంగా పలు ఆవిష్కరణలు జరిగాయి. మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సైన్సు పరిష్కారం చూపుతుంది. సైన్స్ వాస్తవంపై ఆధారపడి పనిచేస్తుంది. మతం నమ్మకం ఆధారంగా నడుస్తోంది. అయితే తాజాగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ భార్య లక్ష్మీ పార్వతి... ఆయన ఆత్మతో మాట్లాడినట్లు వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఐఐటీ లో పని చేసే మరొక విద్యావేత్త తాను మంత్రాలు చదివి దెయ్యాలను వదిలించానని తెలిపారు. ఒక రాజకీయ నాయకుడు తాను శ్రీకృష్ణుడితో మాట్లాడని చెప్పారు. నిరక్షరాస్యుల కంటే విద్యావంతులే ఎక్కువగా మూఢ నమ్మకాలని ఆశ్రయిస్తున్నారని ఈ ఉదాహరణలను బట్టి అర్థం అవుతుంది. గత ఏడాది మదనపల్లెలో విద్యావంతులైన తల్లిదండ్రులు మూఢనమ్మకాలకు తమ సంతానాన్ని బలి తీసుకున్నారు. కరోనా నేపథ్యంలో అనేక కొత్త మూఢ నమ్మకాలు వెలుగులోకి వచ్చాయి. బ్రదర్ అనిల్ కుమార్ ఏకంగా తాను కరోనాని తొక్కేశానని ప్రకటించారు. ఇప్పటికే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇందుకు సంబంధించి ఒక ముసాయిదాని తయారుచేసింది. అయితే అది చట్ట రూపం దాల్చలేదు. మతం పేరుతో నైతిక విలువలు బోధించడం వేరు. ప్రజలకుండే కొన్ని నమ్మకాలను సొమ్ము చేసుకోవడం వేరు. దైవంపై నమ్మకం ఒక వ్యక్తిగత అంశం. ఏ ఇద్దరి నమ్మకాలు ఒకే విధంగా ఉండవు. పేదరికం, ఒంటరితనం, సైన్స్ ఫలాలు అందరికీ సమానంగా అందకపోవడం తదితర కారణాల వల్ల ప్రజలు మూఢనమ్మకాలను ఆశ్రయిస్తున్నారు. మూఢ నమ్మకాల వల్ల అమాయకులు. బలి అవుతున్నారు. ప్రజలలో క్రమంగా ప్రశ్నించే గుణం తగ్గిపోతుంది. ప్రజల వ్యక్తిగత నమ్మకాలను పాలకులు తమ ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారు. అనేక సైన్స్ ఆవిష్కరణలకు సరైన ప్రచారం లభించడం లేదు. సైన్సువాదులు అనేక ఏళ్లుగా మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అయితే వీరిపై ఇటీవల కాలంలో దాడులు పెరిగాయి. దైవాన్ని నమ్మకపోవడం కూడా మత స్వేచ్ఛలో భాగమేనని దైవాన్ని నమ్మేవారు గుర్తించాలి. దైవాన్ని నమ్మేవారిని ఏ నాస్తికుడు దూషించడు. ఏ ఒక్క సైన్స్ ప్రేమికుడు వారిపై దాడి చేయడు. సైన్స్‌వాదులు దేనిని గుడ్డిగా నమ్మరు.ఒక సంఘటన జరిగితే దానికి గల కారణాన్ని విశ్లేషిస్తారు. ప్రజలకు వివరిస్తారు. వివిధ రకాల విశ్వాసాలున్న కొందరు తమ నమ్మకాలే గొప్పవని ఘర్షణ పడతారు. ఇటువంటి వారే హేతువాదులపై దాడులు చేస్తారు. యువత కూడా కొత్త రకం మూఢ నమ్మకాలను ఆశ్రయిస్తున్నారు. మూఢ



నమ్మకాలకు వ్యతిరేకంగా చట్టం తెచ్చే విధంగా సైన్స్ వాదులు కృషి చేయాలి. ఆదే సమయంలో వివిధ రకాల మూఢనమ్మకాల గురించి ప్రజలకు అవగాహన కల్గించాలి. హేళన, పరిహాసం ద్వారా గాకుండా ఓపికగా సైన్స్ వాదులు ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా వివరించాలి. కేవలం మూఢ నమ్మకాలపైనే కాకుండా నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా సైన్స్ వాదులు దృష్టి సారించి, వాటిని అధిగమించడానికి తగు సూచనలు ఇవ్వాలి. అప్పుడే ప్రజలలో రోజురోజుకు పెరుగుతున్న మూఢ నమ్మకాలు తగ్గుతాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకం అమలు

### రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజాపాలన : రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకం అమలు చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శనివారం దళిత బంధు పథకం అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కొప్పుల ఈశ్వర్ కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళిత బంధు పథకం సత్ఫలితాలతో దళితులు అభివృద్ధి బాటలో పయనిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయుటకు నిర్ణయించారనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 118 నియోజకవర్గాల్లో మొదటిదశలో నియోజకవర్గానికి 100 మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేసి దళిత బంధు పథకం అమలు చేస్తామని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు సమావేశాలు పెట్టుకొని ఫిబ్రవరి 5వ తేదీ లోగా అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి అందించాలని సూచించారు. మార్చి నెల 7వ తేదీలోగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 10 లక్షలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఇందులో నుండి రూ. 10 వేలు లబ్ధిదారులకు రక్షణ నిధిగా ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ లోగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంతో పాటు, వారికి బ్యాంకు ఖాతాలు తెరిపించాలని కలెక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారులు లాభసాటి యూనిట్లను ఎంపిక చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గాల్లోని అర్హులైన దళిత కుటుంబాల అందరికీ దళిత బంధు పథకం అమలవుతుందని తెలిపారు. మార్చి నెల 7వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపిక చేసుకున్న యూనిట్లను కలెక్టర్లు గ్రౌండింగ్ చేయాలని అన్నారు. దళిత బంధు పథకం అమలుకు ఈరోజు రూ. 100 కోట్లు విడుదలయ్యాయనీ, మరో రెండు మూడు రోజుల్లో రూ. 12 వందల కోట్లు విడుదల చేసి అన్ని జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. నిధులకు కొరత లేదని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో నీ గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో దళిత బంధు పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకు ఖాతాలు తెరువడం, జాబితాలు సిద్ధం చేయడం యూనిట్లను గ్రౌండింగ్ చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రతి నియోజకవర్గంలో అర్హులైన 100 మందిని ఎంపిక చేసి ఫిబ్రవరి, 5 లోగా అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తామని, మార్చి మాసంలో గ్రౌండింగ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిఖిలతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డిఆర్డిఓ కృష్ణన్, డిఎస్ సిడిపిఓ మల్లేశం, ఈడి ఎస్సీ కార్పొరేషన్ బాబూమోజెస్, ఎల్ డిఎం రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వేడివేడిగా మున్సిపల్ పార్టీ సమావేశం



తాండూర్ ప్రజా ప్రతినిధి : తాండూరు మున్సిపల్ పార్టీ సమావేశం వేడివేడిగా జరిగింది చైర్మన్ సంతకం లేకుండానే బడ్జెట్ను ప్రవేశపెట్టి ఆమోదం పొందింది ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ అశోక్ కుమార్ అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ ప్రవేశ పెట్టినట్లు చెప్పారు ఉప్పల్ చైర్మన్ ఇంటికి మూడు బడ్జెట్ జెండా కాపీలను పంపినట్లు చెప్పారు అయినప్పటికీ ఆమె సంతకం చేయలేదని కౌన్సిలర్ లకు అంచనా రూపాయలు మాత్రమే సృష్టించిందని అత్యవసర పనులను గుర్తించి బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు ఈ సమావేశానికి శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ స్వప్న మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు కాంగ్రెస్ సిపిఐ తెలంగాణ జన సమితి కౌన్సిలర్లు సోమశేఖర్ శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ గౌడ్ టిఆర్ఎస్ కౌన్సిలర్ లు తదితరులు హాజరైనారు 50 శాతం మంది కౌన్సిలర్ల కన్నా ఎక్కువ మంది సమావేశం ఏర్పాటు చేయమని చెప్తే రాతపూర్వకంగా రాసిస్తేనే ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సంతకం లేకుండా బడ్జెట్ను ప్రవేశ పెట్టినట్లు కమిషనర్ అశోక్ కుమార్ తెలిపారు ఈ సమావేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టూ వీలర్ ఆధ్వర్యంలో బాక్సులు వితరణ





మధిర, జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణ టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు సాంబిరెడ్డి ఆధ్వర్యంలో మధిర టౌన్ ఉపాధ్యక్షులు జాన్ సైదా సొంత ఖర్చులతో మెకానిక్ పొదుపు బాక్సులు ఇవ్వటం జరిగిందిజాన్ సైదా మన యూనియన్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాము ఈ సందర్భంగా టు వీలర్ అసోసియేషన్ మాట్లాడుతూ మెకానికల్ ఆపదలో ఉన్న వారికి ఆదుకోవటం మా అసోసియేషన్ ఆధ్వర్యంలో లో మెకానిక్ ఏ బాధ వచ్చినా మా బాధ గా పరిగణిస్తూ మెకానిక్ అండగా ఉంటామని వారు కోరారు బాక్స్ లు మెకానిక్ ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది ఈ బాక్స్ లో ఏ ఆయిల్ కంపెనీ కు పము అయినా సరే వేసిన తీసుకోవడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆలీ మరియు టౌన్ సెక్రెటరీ శ్రీనివాస చారి పాల్గొనడం జరిగింది ఈ బాక్స్ లకు తాళాలు బాబా ఫౌండ్రీ వారు ఏర్పాటు చేయడం జరిగింది వారికి మన యూనియన్ తరఫున కృతజ్ఞతలు

## తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠకు కృషి చేద్దాం

### టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ గూడెం సుభాష్ యాదవ్



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ పునఃప్రతిష్ఠకు అహర్నిశలు కృషి చేయాలని టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ గూడెం సుభాష్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడలోని గొడుగు పాండు అధ్యక్షతన పాం హౌజ్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త క్రమ శిక్షణతో పార్టీ నియమనిబంధనలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర టిడిపి ప్రదాన కార్యదర్శి ఆరిఫ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, మాజి సర్పంచ్ పాండు నాయక్, ఆమీర్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రావు విగ్రహాల భూమి పూజ



ఎర్రుపాలెం జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో బి. ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రావు విగ్రహాల భూమి పూజ ఈ కార్యక్రమానికిఎర్రుపాలెం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకల రమేష్ మాదిగ ను ఆహ్వానిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ మరియు తక్కలపాడు గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్ మాదిగ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ 24 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు తక్కెళ్ళపాడు గ్రామానికి విచ్చేసి ఈ భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వంద మందికి దళిత బంధు



వెల్గటూర్, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి). : ఈహార్దిక సంవత్సరములో దళిత బందు లక్ష్యాలను పూర్తి చేయాలి ప్రతి శాసనసభ నియోజకవర్గంలో వందమందిని గుర్తించాలి ఇందుకోసం కలెక్టర్లు స్థానిక శాసన సభ్యుల సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసి గ్రౌండ్ లెవెల్ లో దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక చేసుకొని లక్ష్యం చేరుకోవాలి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో దళిత బంధు పథకం పై సి ఎస్ రమేష్ కుమార్ తో కలిసి సమీక్షించారు. సీ.ఎం కె.సి.ఆర్ దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన పథకమని తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ అని మంత్రి అన్నారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సదరు అసెంబ్లీ ఉన్నతాధికారి నియమించాలని ఆదేశించారు. ఈ పథక లబ్ధిదారులను ఫిబ్రవరి 5 లోపు ఎంపిక చేయాలని సి ఎస్ ఆదేశించారు. ఎంపికైన లబ్ధిదారులకు రెండు రోజుల్లో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలి, మార్చి మొదటి వారంలో ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పొంగులేటిపై వస్తున్న పుకార్లు నమ్మవద్దు..

### టిఆర్ఎస్ నాయకులు షేక్ యాకూబ్ పాషా..



తల్లాడ, జనవరి 22 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రజాదరణ కలిగిన నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి పై వస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని టిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. యాకూబ్ పాషా సూచించారు. పొంగులేటి పార్టీ మారుతున్నారంటూ పలు పత్రికల్లో, సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంచి ప్రజాదారుణ కలిగిన నేత అని, అటువంటి నేతపై ఇటువంటి ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు, అభిమానులు ఎవరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆ పరిస్థితి వస్తే నిర్ణయం వచ్చేదాకా వేచి చూడాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలను గెలిపించుకునే సత్తా ఆయనకే ఉందన్నారు. పార్టీ అధిష్టానం కూడా పునరాలోచించుకోవాలన్నారు.

## మేడికొండ కళ్యాణి ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగుతున్న జ్వరం సర్వే



మధిర : మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి 7వ వార్డ్ కౌన్సిలర్ లోమేడికొండ కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో రెండో రోజు జ్వరం సర్వే నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా హైస్కూల్ దగ్గర నుండి ప్రతి ఇల్లు తిరిగి ఇంట్లో వున్నవారిని కరోనా వాక్సిన్ చేయించు కున్నారా లేదా?, అలాగే జ్వరం జలుబు దగ్గు లాంటి లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి వివరాలు తెలుసుకోవడంతో పాటు కొద్దిపాటి లక్షణాలు ఉన్న ఒక 5మంది కి కరోనా కిట్టు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ కా. ని. కార్యదర్శి మేడికొండ. కిరణ్, మున్సిపల్ ఇంచార్జి గోపి, వి ఆర్ ఏ మానస, ఆశ వర్కర్స్ మరియు మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వంద మందికి దళిత బంధు



వెల్గటూర్, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి). : ఈహార్దిక సంవత్సరములో దళిత బందు లక్ష్యాలను పూర్తి చేయాలి ప్రతి శాసనసభ నియోజకవర్గంలో వందమందిని గుర్తించాలి ఇందుకోసం కలెక్టర్లు స్థానిక శాసన సభ్యుల సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసి గ్రౌండ్ లెవెల్ లో దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక చేసుకొని లక్ష్యం చేరుకోవాలి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో దళిత బంధు పథకం పై సి ఎస్ రమేష్ కుమార్ తో కలిసి సమీక్షించారు. సీ.ఎం కె.సి.ఆర్ దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన పథకమని తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ అని మంత్రి అన్నారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సదరు అసెంబ్లీ ఉన్నతాధికారి నియమించాలని ఆదేశించారు. ఈ పథక లబ్ధిదారులను ఫిబ్రవరి 5 లోపు ఎంపిక చేయాలని సి ఎస్ ఆదేశించారు. ఎంపికైన లబ్ధిదారులకు రెండు రోజుల్లో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలి, మార్చి మొదటి వారంలో ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఇంటి ఇంటి కి పివర్ సర్వే



ఇబ్రహీంపట్నం జనవరి తేది 22ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ పరిధిలో 7వార్డ్ కొండ్రు శ్రీలత రాంబాబు గారు సీతారాం పేట



గ్రామంలో మరియు ఇబ్రహీంపట్నం 12 వ వార్డు ఆకుల మమత ఆనంద్ ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ చేర్మెన్ కప్పరి స్రవంతి చందు మరియు మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి లు కొర్రే సుజాత మరియు శ్రీలత పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్డీఓ విజయకుమారి



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజాపాలన : వికారాబాద్ ఆర్డీఓ గా బాధ్యతలు స్వీకరించిన విజయకుమారి వికారాబాద్ ఎమ్మెల్యే ఆనందును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికారాబాద్ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో అమరేందర్ ఉన్నారు.

## టెక్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఉద్యోగం పొందిన ఎస్ సి,ఎస్ టి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్ సి,ఎస్ టి విద్యార్థులకు 50 కోట్ల రూపాయలతో విద్యా,ఉపాధి అవకాశాలకై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు తెలంగాణ ఎస్ సి,ఎస్ టి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్. అమీర్ పేట్ లో టెక్ నాలెడ్జ్ సంస్థ డైరెక్టర్ దండు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ సి,ఎస్ టి విద్యార్థులకు నిర్వహిస్తున్న క్యాంపస్ ట్రైనింగ్ ప్రోగ్రాం వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుపేద వర్గాలైన ఎస్ సి,ఎస్ టి ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పూర్తయి టెక్ నాలెడ్జ్ ద్వారా ట్రైనింగ్ తీసుకొని వివిధ కంపెనీలలో రిక్రూట్ అయిన ఎస్ సి,ఎస్ టి విద్యార్థుల కు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తెలంగాణ ఎస్ సి,ఎస్ టి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఆనంద్,రమేశ్, టెక్ నాలెడ్జ్ సంస్థ నిర్వాహకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న జీయర్ స్వామి నీ అరెస్టు చేయాలి

## దళిత బహుజన సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, జనవరి 22, ప్రజాపాలన: దళిత, బహుజన వర్గాల ను అవమానపరచిన చిన్న జీయర్ స్వామి నీ అరెస్టు చేయాలని దళిత బహుజన సంఘాల డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం రోజున దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో చిన్నజీయర్ స్వామికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ఆహార అలవాట్లను తూలనాడుతూ మాట్లాడిన చిన్న జీయర్ స్వామి నీ ప్రభుత్వం తక్షణం అరెస్టు చేయాలని వివిధ దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈ సదర్భంగా నాయకులు మాట్లాడుతూ మెజార్టీ వర్గాల ఆహార సంస్కృతిని గౌరవించాలనే కనీస ఇంగితం లేని విధంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడాడని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ మహనీయుడు రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రవర్తిస్తూ అన్ని వర్గాలను గౌరవించాలని, హెచ్చరించారు. చిన్న జీయర్ స్వామి కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బహుజన సంఘాల వారు ఫిర్యాదు చేసినా నేటికీ అధికారులు ఆయనపై ఎలాంటి చర్య తీసుకోలేదని విమర్శించారు. ఆయనను తక్షణం అరెస్ట చేయాలని, మెజారిటీ బహుజన వర్గాలకు చిన జీయర్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆహార సంస్కృతి ఆధారంగా బహుజన వర్గాల పై దాడులు చేస్తున్న మనువాదుల ఆగడాలను అరికట్టడానికి బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక కోఆర్డినేటర్ పలిగిరి కనకరాజు, ప్రజాస్వామ్య ఉ పాధ్యాయ సంఘం నాయకులు అసంపెల్లి రమేష్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు గొడిసెల చంద్రమౌళి, దళిత సంఘం నాయకులు పొట్ట మధుకర్, దేవి సత్యం, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి జిల్లా అధ్యక్షులు ఎం రాందాస్, సింగరేణి ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు యుగంధర్ సాయి, వత్తి రామస్వామి, యువజన సంఘం నాయకులు రాజ్ కుమార్, జైపాల్ సింగ్, శ్రీమన్నారాయణ, వివిధ దళిత బహుజన ప్రజాస్వామిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జీవించి ఉన్న రైతును మృతి చెందినట్లు ఫ్యామిలీ ట్రీ రాసిన తహశీల్దార్



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజాపాలన : తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన మోమిన్పేట తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ శివారెడ్డి పేటకు చెందిన మీర్ తయ్యుబ్ అలీ కుమారుడు మీర్ సుకూర్ అలీ శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రంలోని వివరాల ప్రకారం... మోమిన్పేట మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన 46, 49 సర్వేనెంబర్లలో గల 3.36 భూమిని వికారాబాద్ శివారెడ్డి పేటకు చెందిన మీర్ సుకూర్ అలీ జిపిఏ చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2014 వరకు ఇ సి లో వారి పేర్లు ఉన్నాయని ఇటీవల మోమిన్పేట తహశీల్దార్ వేరొకరి పేరు మీద సక్సెషన్ చేశారని పేర్కొన్నారు.



2005లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దుచేసి పట్టాదారుకు సమాచారం లేకుండా మూడో వ్యక్తికి ఏ ప్రాతిపదికన మ్యుటేషన్ చేశారని ఫిర్యాదులో ప్రశ్నించారు. అదేవిధంగా ఫ్యామిలీ ట్రీ వేసినట్లు చూపిన దస్త్రాల్లో ఆశయ్య చెల్లెలు బిచ్చమ్మ బ్రతికున్నా చనిపోయినట్లు చూపించారని పేర్కొన్నారు. ఈ విధంగా తప్పుడు దస్త్రాలు సృష్టించి, పంచనామా నిర్వహించకుండా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన మోమిన్పేట తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్, ఫ్రెండ్లి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, జనవరి, 22 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ మినీ స్టేడియంలో పట్టణ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్, క్రియేషన్, మిక్సింగ్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ 2022 ను ఆవిష్కరించి, అనంతరం జగిత్యాల పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కస్తూరి రాకేష్ కుమార్, శ్యామ్ సుందర్ తండ్రి కస్తూరి మోహన్ స్మారకార్థం జరుగుతున్న ఫ్రెండ్లి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, హెచ్ సిఎ మెంబెర్ దావ సురేశ్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోగ ప్రవీణ్, జగిత్యాల పట్టణ ఫోటో %ు% వీడియో గ్రాఫర్స్, క్రియేషన్, మిక్సింగ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి సంతకం పుస్తకం పాత్రికేయులకే అంకితం

### రచయిత, పాత్రికేయుడు జనార్దన్




జగిత్యాల, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): సమాజ నిర్మాణంలో భాగమై పాత్రికేయ వృత్తిలో చేరానని సంపాదకీయం లో విశ్లేషణాత్మక సంకలనాలను రాసి వాటన్నిటినీ సాక్షి సంతకంతో సంక్షిప్తం చేశానని దీన్ని పాత్రికేయులకే అంకితం చేస్తున్నానని ఏడిటర్, రచయిత దేవరశెట్టి జనార్దన్ అన్నారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో సాక్షి సంతకం పుస్తకం పలువురు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ తన చేతుల మీదుగా ఎన్నో రచనలు వెలుగుచూశాయన్నారు. లాక్ డౌన్ సమయంలో అందరూ ఇండ్లకే పరిమితమయ్యారు. ఇదే సమయంలో సమాజ హితాని ఆశిస్తూ ఎన్నో రచనల్ని చేశానన్నారు. వీటన్నింటిని కూడికరించి సాక్షి సంతకం తో మీముందుకు తెచ్చానని దీనిపై అందరి అభిప్రాయాలను ఆశిస్తున్నానని దీన్ని పాత్రికేయులకు అంకితం చేస్తున్నానని జనార్దన్ అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓ పాత్రికేయుడిగా, సంపాదకుడుగా జనార్దన్ రచనలు సమాజ హితానికై తోడ్పడ్డాయన్నారు. వృత్తిలో ఆదరక, బెదరక, నిజా నా ఇజం అంటూ నిర్భయంగా వార్తలు రాసి జనార్దన్ ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాడని అన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉండి తన రచనలను పాత్రి కేయులకు అంకితం చేయడం సంతోషాదయకమని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని మంచి రచనలను తేవాలని ఈ దిశగా ఆ దేవుడు సహకరించాలని శ్రీనివాసరావు కోరారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ టి.వి.సూర్యం మాట్లాడుతూ సాక్షి అంటేనే వాంగ్యలం అని ఇలాంటి సునిషిత అంశాలతో రచన చేసిన జనార్దన్ రచనను చదవాల్సిందేనని సూర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి వేత్త నల్లాల లక్ష్మీరాజమ్, సిరిసిల్ల రాజేంద్రశర్మ, శ్రీనివాస్, నాగరాజుతోపాటు పలువురు ఉన్నారు.

## ఇంటింటి జ్వరం సర్వే, వ్యాక్సినేషన్ సరళి లో పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, జనవరి 22 ( ప్రజాపాలన ప్రతినిధి): కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఇంటింటి జ్వరం సర్వే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రురల్ మండలం చలిగల్ గ్రామంలో వ్యాక్సినేషన్ సరళి మరియు జ్వరం సర్వే కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కరోనా 3వ దశ తీవ్రత నేపథ్యంలో ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఇంటింటికి జ్వరం సర్వే తెలంగాణ ఆరోగ్య శాఖచే నిర్వహించే జ్వరం సర్వే ప్రతి ఒక్క ఇంటికి వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని మరియు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలను చెక్ చేసుకోవాలని అన్నారు. కరోన తీవ్రత ఇప్పటికే పెరుగుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ%శీ% హెచ్చరిక ప్రకటించిందని అన్నారు. సర్వేలో కరోనా లక్షణాలు కనబడితే ప్రతి ఒక్క పేషెంట్ కి మెడికల్ కిట్ ను తెలంగాణ ఆరోగ్య శాఖచే ఉచితంగా ఇవ్వబడుతుందని అన్నారు. గ్రామాలలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు అందరూ తమ తమ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి కూడా ఫీవర్ సర్వేలో పాల్గొనే విదంగా చూడాలని, స్థానిక వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని, జిల్లా ప్రజలను రక్షించుకునే బాధ్యతలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రురల్ ఇంచార్జ్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్ ఎంపీడీఓ రాజేశ్వరి, ఎంపిఓ రవిబాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి, నాయకులు సత్యం, రాజన్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కోన.నరసింహారావు | - | మధిర రూరల్ | - | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | - | ఎర్రుపాలెం | - | 8142196692 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| భుక్య శ్రీను | - | బోనకల్ | - | 86881020885 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| పి.పండు | - | చేవేళ్ల | - | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | - | జిల్లేడు, చౌదరిగూడ | - | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | - | రాజేంద్రనగర్ | - | 9666603538 |


## సమాజంలో కోవిడ్ 19 వ్యాప్తి సమాచారం పొందుపరచడమే లక్ష్యం

### సైంటిఫిక్ టీం లీడర్ రఘునాథ్ బాబు



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజా పాలన : సమాజంలో కోవిడ్ 19 విస్తరణ సమాచారాన్ని సేకరించి పొందుపరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని సైంటిఫిక్ టీం లీడర్ రఘునాథ్ బాబు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డుకు సంబంధించిన బూరుగుపల్లిలో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగమ్ జడ్పీటీసీ మాజీ చైర్మన్ ముత్తహర్ షరీఫ్, టెక్నికల్ అసిస్టెంట్ గజానన్ డోరె, సీనియర్ ఏఎన్ఎం తులసితో కలిసి కోవిడ్ 19 వ్యాప్తి సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వయస్సు గల స్త్రీ పురుషులలో కాలక్రమేణా కొత్త కేసులు సంభవించే రేటును అర్థం చేసుకోవడానికి మాకు ఈ సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రోగ లక్షణాలను గుర్తించడానికి రక్తనమూనాలను సేకరించి పరిశోధన అధ్యయనాల కోసం ఉపయోగిస్తారు. రక్తం సేకరణలో వ్యక్తిగత రక్షణ పరికరాలు ఆధార్ ఇస్తామని స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనడానికి ఎటువంటి ఖర్చు ఉ ఒడదు అని గుర్తు చేశారు. ఈ సర్వే నుండి మనదేశంలో లో వైద్య మరియు ప్రజారోగ్య పరిజ్ఞానం సాధన యొక్క పురోగతికి దోహదం చేస్తుందని వివరించారు. ప్రయోగశాల ఫలితాలు అధ్యయన బృందానికి డేటా బేస్ లో నమోదు చేయబడతాయి అన్నారు. సేకరించిన వ్యక్తిగత డేటాను గోప్యంగా ఉంచుతామని నటించారు.

## రాయికల్ మండలంలో 23 కరోనా కేసులు కేసులు



రాయికల్ , జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి). పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యక కేంద్రంలో శనివారం 127మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా 23మందికి పాజిటివ్ గా నిర్ధారణ అయ్యినట్లు వైద్యాధికారి డా.ప్రవీణ్ చంద్ర తెలిపారు.రాయికల్16, రామాజిపేట్ 2,రాజనగర్2,ఇటిక్యాల1, శ్రీరామ్ నగర్1 గా నమోదయ్యాయి.వారికి మెడిసిన్ కిట్స్ అందజేసి హోమ్ ఇసోలేషన్ లో ఉండాలని సూచించారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యం లో ప్రతిఒక్కరు తప్పనిసరిగా మస్కులు ధరించాలని కోరారు.

## ఇంటింటి జ్వరం సర్వే, వ్యాక్సినేషన్ సరళి లో పాల్గొన్న రాయికల్ తహసిల్దార్,కే.మహేశ్వర్



రాయికల్, జనవరి 22 ( ప్రజాపాలన ప్రతినిధి): కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఇంటింటి జ్వరం సర్వే కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం లోని రామాజిపేట, అయోధ్య తదితర గ్రామాలలో వ్యాక్సినేషన్ సరళి మరియు జ్వరం సర్వే కార్యక్రమంలో రాయికల్ తహసిల్దార్ కుందారపు మహేశ్వర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా 3వ దశ తీవ్రత నేపథ్యంలో ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఇంటింటికి జ్వరం సర్వే తెలంగాణ ఆరోగ్య శాఖచే నిర్వహించే జ్వరం సర్వే ప్రతి ఒక్క ఇంటికి వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని మరియు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలను చెక్ చేసుకోవాలని అన్నారు. కరోన తీవ్రత ఇప్పటికే పెరుగుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ%శీ% హెచ్చరిక ప్రకటించిందని అన్నారు. సర్వేలో కరోనా లక్షణాలు కనబడితే ప్రతి ఒక్క పేషెంట్ కి మెడికల్ కిట్ ను తెలంగాణ ఆరోగ్య శాఖచే ఉచితంగా ఇవ్వబడుతుందని అన్నారు. గ్రామాలలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు అందరూ తమ తమ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి కూడా ఫీవర్ సర్వేలో పాల్గొనే విదంగా చూడాలని, స్థానిక వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని, రాయికల్ మండల ప్రజలను రక్షించుకునే బాధ్యతలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలల సర్పంచులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగాల్లో రాణించాలి: జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్...



జగిత్యాల, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణం మినీ స్టేడియంలో జరుగుతున్న పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కస్తూరి రాకేష్ కుమార్ శ్యామ్ సుందర్ గారి తండ్రి కస్తూరి మోహన్ స్మారకార్థం జరుగుతున్న ఫ్రెండ్లి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మెంబర్ దావ సురేశ్ ప్రారంభించారు. అనంతరం వసంతసురేశ్ మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ క్రీడా రంగాల్లో ఏదిగి రాణించాలని అప్పుడే శ్రమకు తగ్గ ఫలితాలు ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భోగ ప్రవీణ్ జగిత్యాల పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్స్ క్రియేషన్ మిక్సింగ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## మా సంస్కృతి

అతనితో తెగతెంపులు చేసుకున్నాడు. పెట్టిన పెట్టుబడి వాపసు రాలేదు. ఇక్కడ కుదరదు అని జిల్లా దాటి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ సమీపంలోని కడెం ప్రాజెక్టు కింద, బొంబాయిలో కలిసి పని చేసిన ముగ్గురు మిత్రులు కలిసి కిరాణా బట్టల షాపు ప్రారంభించారు. చిన్నాన్నతో కలిసి పెట్టినాయన వి.కె. కోటా డాక్టర్‌గా జగిత్యాలలో తర్వాతి కాలంలో ప్రసిద్ధి చెంది పుర ప్రముఖుల్లో ఒకడుగా ఎదిగాడు.

ఏటా సత్యనారాయణ పూజ, శుక్రవారం పూజ, పురుళ్లు, పుట్టువెంట్రుకలు మొదలైన పండుగలకు వెంకటాపురం వెళ్లే వాళ్లం. వెంకటాపురంలో ఈత చెట్లు ఎక్కువ. ఇంటిముందే చెరువు. వేసవిలో ఈత పండ్లు విరివిగా దొరికేవి. ఈత కల్లు వెంకటాపురంలో కల్తీ లేకుండా లభించేది. పండగల్లో ఈత కల్లు, మాంసం వడ్డించే వాళు

నేను మా అమ్మమీద అలిగి వెంకటాపురం వెళ్ళినప్పుడల్లా ఆప్యాయంగా దగ్గరికి తీసేది. పోగానే కాళ్ళకు నీళ్ళిచ్చి మర్యాదలు చేసేది. నేను వచ్చానని స్పెషల్ వంటగా పెసరపప్పు, కోడిగుడ్డు వంటి వంటలు చేసేది. చిన్నాన్న ఉన్నప్పుడు తన వెంట వీధుల్లోకి తీసుకువెళ్ళేవాడు. ఈతకల్లు తాగాలని బలవంతం పెట్టేవాడు. పొద్దున్నే లేచి చెరువుకట్ట వెంట గల ఈతచెట్లకు కల్లు కుండలు విడిపించి తాగితే అది కల్లులా ఉండేది కాదు. తియ్యగా నిమ్మరసంతో చేసిన షరబత్‌లా ఉండేది. అది ఎంత తాగినా పెద్దగా మత్తు వచ్చేది కాదు. దాన్నే నీర అనేవాళ్ళు. చిన్నాన్న ఇంటికి కల్లుబింకి వాడకం పెట్టేవాడు. చుట్టాలు వచ్చినప్పుడు మరో బింకి అదనంగా తెప్పించేవాడు.

చిన్నమ్మ మక్క గుడాలు వేసేది. చిన్నాన్న ఇంటికోడిని కోస్తే చిన్నమ్మ చికెన్ వండేది. అలా కల్లు, గుడాలు, చికెన్ పులుసు, చికెన్ వంట ప్రత్యేకంగా చేసేది. జగిత్యాలకు వచ్చినప్పుడల్లా చిన్నమ్మ అరటిపళ్లు తెచ్చేది. అలా చిన్నమ్మ ఒక పెద్ద అక్కలాగా, ఒక తల్లిలాగా ఎప్పుడూ మా పై ప్రేమ కురిపించేది. మా అమ్మను అపారంగా గౌరవించేది.

అక్క చెల్లెళ్ల మధ్య ఏదైనా వాగ్వాదం వస్తే చిన్ని (చిన్నమ్మ) అప్పుడు మాత్రమే అమ్మతో ఎదురు మాట్లాడేది. అందులో కూడా ఎంతో వినయం. నువ్వు ఇల్లు పంచుకున్నవు కదక్కా, నాకు నాయన ఇది ఇస్తే తప్పా? అని సముదాయించేది.

చిన్నమ్మ గురించి ఒక గొప్ప కావ్యమే రాయవచ్చు. నిండైన మనస్సు, దేనికీ వెలితి పడని గుణం. కుటుంబాన్ని, ఇరుగుపొరుగును, బంధువులను అందరిని ఒక తీరుగా గౌరవించేది. ప్రేమించేది. ఆత్మీయత కురిపించేది. అమ్మ వద్ద కోపం, ప్రేమ రెండూ ఉంటే, చిన్నమ్మ దగ్గర ప్రేమ ఒక్కటే ఉండేది. అందుకని ఎపుడు కోపం వచ్చినా, బాద కలిగినా, అమ్మమీద అలిగినా, బుద్ధిపుట్టి ఎక్కడికైనా పోవాలనిపించినా, చిన్నమ్మ ఇంటికే వెళ్ళేవాళ్ళం. అలా జీవితమంతా చిన్నమ్మ సేవలందిస్తూనే గడిచిపోయింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఫీవర్ సర్వే మరియు వ్యాక్సినేషన్ త్వరగా పూర్తి చేయాలి: తాసిల్దార్ రమేష్



ఇబ్రహీంపట్నం, జనవరి 22( ప్రజాపాలన ప్రతినిధి ): మండలం లోని అమ్మక్కపేట్, ఇబ్రహీంపట్నం, ఎర్దండి, కోజన్ కొత్తూరు, కేషపూర్ గ్రామాల్లో ఇంటింటికి జరుగుతున్న ఫీవర్ సర్వే ను మరియు వాక్సినేషన్ కార్యక్రమాన్ని తహశీల్దార్ రమేష్ పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేసుకొని ఫీవర్ లక్షణాలు కనిపించిన వారిని గుర్తించి వారికి మందులు ఇవ్వాలని అలాగే వాక్సినేషన్ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని గ్రామాల్లో తిరిగే సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వీఆర్వో లు వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## సమస్య వలయంలో బస్తీలు: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్



శేరిలింగంపల్లి -ప్రజా పాలన (జనవరి 22) :శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని జనప్రియ నగర్ లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రావు అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ. బస్తీలో అనేక సమస్యలు ప్రజలు మా దృష్టికి తీసుకురావటం జరిగింది అని అన్నారు. ప్రజా సమస్యలు ఆర్భాటాలే కాని పరిష్కారం లేదు అని అన్నారు. ముఖ్యంగా దోమల బెడద ,విధి దీపాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సక్రమంగా లేక పోవటం అని ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటురన్నారు అని అన్నారు. అలాగే పూర్తి కానీ రోడ్డుతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేగాక బస్తీలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి ఉందని, స్థానికంగా పారిశుధ్యం అధ్వనంగా తయారై%శీ%దన్నారు. అలాగే రోడ్లపైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ పై కప్పు సరిగా లేకపోవడంతో వాహనాలు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. డ్రైనేజీ నీరు మొత్తం రోడ్ల మీదనే నిలుస్తున్నాయని అన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే యుద్ధప్రాతిపదికన నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల స్థానిక సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని బిజెపి తరపున డిమాండ్ చేసారు. అలాగే కరోన విజృంబిస్తున్న నేపథ్యంలో బస్తీల్లో పరిశుభ్రత సేవలను అందించాలని రోజు శానిటేషన్ ను చెయ్యాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీశైలం కురుమ, రవి గౌడ్, జితేందర్, కోటేశ్వరరావు, బాబు రెడ్డి, నర్సింహా, యాదగిరి, రవి, నాగేశ్వరరావు, శేఖర్ రెడ్డి, జాన్సీ, సాయి కుమార్, రామారావు, కోటి, సత్తిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు కెనాల్ కింద 13 వ డిస్టిబుట్ మరమ్మతు చేయండి

### బిజేపి మండల అధ్యక్షుడు గోలి చందు



జన్నారం రూరల్ జనవరి 22 ప్రజాపాలన:- కడెం ప్రాజెక్టు కెనాల్ కింద జన్నారం మండలంలో 13వ డిస్టిబుట్ కు 15 సంవత్సరములుగా మరమ్మతు జరపడం జరుగుటలేదని బిజెపి మండల అధ్యక్షుడు గోలి చందు తెలిపారు, ఈ సందర్భంగా ప్రజాపాలన విలేకరులుతో మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు కెనాల్ 13 వ డిస్టిబుట్ ను లైనింగ్ మరమ్మతు పూణప్రారంబించడం లేకపోవడం చేత కెనాల్లో నీరు వృధాగా వుండి గుంతలు ఎర్పడి చివరి వరకు మందపల్లి రూపునాయక్ తండా వరకు కెనాల్ ద్వారా నీరు రైతులకు సాగుకు వచ్చే పంటలకు నీరు చేరక ఎండిపోతున్నాయి పేర్కొన్నారు, నేడు జన్నారం మండల బిజెపి పార్టీ తరపున 13వ డిస్టిబుట్ కెనాల్ లైనింగ్ మరమ్మతు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అధికారులు వస్తున్నారు పోతున్నారు చూచి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం వేంటనే దృష్టి సారించి కెనాల్ లైనింగ్ మరమ్మతు చేపట్టి 13 వ డిస్టిబుట్ పై అదారపడ్డ గ్రామ రైతాంగానికి న్యాయం చేయాలని బిజెపి పార్టీ అదర్యంలో ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్ చార్జ్ తమ్మినేని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గోలి చందు, మండల ప్రదాన కార్యదర్శి వంగపల్లి సురేష్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఎస్టి మెర్జ అధ్యక్షుడు తిరుపతి, బూత్ అధ్యక్షుడు రాజు రెడ్డి రైతు తదితరులు పాల్గొన్నారు.

## కేశవనగర్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట

### జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే సమస్యలు పరిష్కరించాలి



శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 22) :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో కేశవనగర్ కాలనీ లో ప్రజా సమస్యలపై బస్తీ బాట లో భాగంగా స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటు కేశవనగర్ కాలనీలో సమస్యల గురించి ప్రజలను ఆరా తీశారు గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి . అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీ లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ కి తెలియజేయడంతో బస్తీలో డ్రైనేజి, సీసీ రోడ్డులు, వీధి దీపాల పనితీరుపై తనిఖీ చేశారు. జి.హెచ్.ఎం.సి అధికారులతో మాట్లాడుతూ కేశవనగర్ లో తాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజి ,మురికి కాలువల పనుల గురించి చర్చించారు. బస్తీలో వెంటనే కొత్త సీసీ రోడ్లు మంజూరు చేయాలనీ అధికారులని కోరారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాము అన్ని ఎలాంటి సమస్య ఉన్న తనని సంప్రదించాలని స్థానికులకు కోరారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి . కరోన వ్యాధి బాగా సంభవించి రోగులు పెరుగుతున్నారు కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ భౌతిక దూరం పాటించాలని తప్పనిసరిగా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బస్తీబాట కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాధ్ , గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి , సీనియర్ నాయకులు రమేష్,కిషన్ గౌలి, ఈశ్వర, ప్రసాద్, రాజు, శ్రీను , వెంకటేష్,రాజు.రంగ,యాదగిరి,హనుమంతు,శైలు,పాపి,గోరఖ్, మరియు కాలని సంక్షేమ సంఘం సభ్యులు, బిజెపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొవిడ్ కట్టడి కోసం ప్రభుత్వం చేపట్టిన ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ

శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 22) :చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట కాలనీలో ఆరోగ్య కార్యకర్తలు,వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ పరిశీలించి కొవిడ్ లక్షణాలు ఉన్నవారికి వెంటనే మెడికల్ కిట్ లను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ అందజేశారు....ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి ఫీవర్? సర్వే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరిష్ రావు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు.... వైద్యబృందాలు ఇంటింటికీ వచ్చి ప్రజలను లక్షణాలు అడిగి తెలుసుకుంటున్నారని....జ్వరం, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఉన్నా వారికి వెంటనే మెడికల్ కిట్లు అందిస్తున్నారని తేలిపారు....ప్రతి ఒక్కరు ఈ ఫీవర్? సర్వేకు సహకరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది,%+ఎవీజ% సిబ్బంది కాలని వాసులు అక్బర్ ఖాన్,యుసుప్,ఖదార్,అమిత్ తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ శెట్టి సూర్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: కాంగ్రెస్ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు



మధిర జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు జిలుగుమాడు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఉద్యోగి శంకర్ శెట్టి సూర్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు తెలిపారు .శంకర్ శెట్టి సూర్యనారాయణ గారు క్రమశిక్షణ కలిగిన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ జిలుగుమాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అన్ని కార్యక్రమాల్లో ముందుండి నడిపించికుంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు రావుట్ల పుల్లాచారి దోర్నాల వెంకట రవి ఆవుల గురుబ్రహ్మం జల్లేపల్లి ప్రసాద్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు చింత మాల కు ఘనంగా నివాళి



మధిరజనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం నిదానపురం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిమాజీ మార్కెట్ డైరెక్టర్ చింత మాల శ్రీనివాసరావులి దశ దిన కర్మ కు హాజరై చింత మాల శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముందుగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా కాంగ్రెస్ పార్టీలో సైనికుడు కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ పనిచేసేవారిని వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ శ్రీనివాసులు లేని లోటు మారలేదని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తాలి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దా రా బాలరాజుగ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లిగుండా వీరారెడ్డిలి ఆమాదే సొసైటీ చైర్మన్ లిరంగా అప్పారావులి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లితూమాటి నవీన్ రెడ్డిలి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుఅద్దంకి రవి కుమార్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు లిబిట్రా ఉద్దండయ్యలి , మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి సేవాదల్ మండల అధ్యక్షులు లిఆదూరి శ్రీనివాస్‌లి సైదాల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి కాంగ్రెస్ నాయకులు లిమోచర్ల సురేష్, ఆదిమూలం శ్రీనివాస్ చిలువేరు శాంతయ్య మైలవరపు చక్రి చింత మాల గోపాలరావు కళ్యాణ్ కుమార్, పిల్లి శ్రీనివాస్‌లి. తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

## మియాపూర్ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతాం: ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 22) :మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలిపారు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ .శనివారం రోజుమియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మితున్నటువంటి సిమెంటు రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు మరియు స్థానికులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న ప్రజలు ప్రతి ఒక్క సమస్య నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని కాలనీ వాసులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఈ స్రవంతి,వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్, స్థానిక నాయకులు వెంకటేష్,శివ,రాణి,దేవేందర్,ప్రసాద్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



బీరుపూర్, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ చర్లపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త అజ్మీరా శ్రీకాంత్ తండ్రి అనారోగ్యంతో బాధపడడంతో అజ్మీరా శ్రీనును బీరుపూర్ బీజేపీ మండల ఇంచార్జ్ మదన్ మోహన్ పరామర్శించారు. హాస్పిటల్ వైద్యం ఖర్చుల కోసం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల్ బిజెపి అధ్యక్షుడు ఎనగందుల చంద్రశేఖర్ అజ్మీర రాజేందర్ అజ్మీర నరేష్ మార్కండేయ నారపాక ప్రభాకర్ అనిల్ ప్రతాప్ వెంకటేష్ భూమేష్ ఉన్నారు.



# దసరాతో మాలీవుడ్ లో నానీకి క్రేజ్?



మల్లు అర్జున్ గా మాలీవుడ్ ప్రేక్షకుల అభిమానం చూరగొన్నాడు అల్లు అర్జున్. అతడి సినిమా వస్తోంది అంటే మోహన్ లాల్ .. మమ్ముట్టి లాంటి స్టార్లకు సైతం తమ సినిమాలను రిలీజ్ చేసేందుకు ఆలోచిస్తున్నారు. దేవుడు నడియాడే గడ్డపై అంత గొప్ప ఫ్యాన్ ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తున్నాడు బన్ని.ఆ తర్వాత మన స్టార్లంతా మాలీవుడ్ లో సత్తా చాటేందుకు ఎవరికి వారు ప్రత్నిస్తున్నారు. అక్కడ కూడా పెద్ద మార్కెట్ ని సంపాదించుకోవాలనే తహతహ ప్రణాళికల్లో కనిపిస్తోంది. ప్రభాస్ .. రానా లాంటి స్టార్లకు ఇప్పుడు మాలీవుడ్ లో ఫాలోయింగ్ ఉంది. తదుపరి నేచురల్ స్టార్ నాని కూడా మాలీవుడ్ మార్కెట్లో గ్రిప్ పెంచుకోవాలన్న తపనతో ఉన్నాడు.నాని నటిస్తున్న తదుపరి చిత్రం దసరాలో ఓ మాలీవుడ్ యువనటుడు కీలక పాత్రలో నటిస్తారని తెలుస్తోంది. యువ చిత్రనిర్మాత శ్రీకాంత్ ఓదెల రూపొందిస్తున్నారు. పల్లెటూరి తెలంగాణా డ్రామాతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో నాని నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపిస్తారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. తాజా సమాచారం మేరకు.. మలయాళ యువనటుడు రోషన్ మాథ్యూ ఇందులో కీలక పాత్రను పోషించనున్నారు. ప్రస్తుతం సౌత్ సినిమాల్లో అత్యంత ప్రామిసింగ్ యువ నటుల్లో రోషన్ మాథ్యూ ఒకరు. రోషన్ ఈ చిత్రంలో నాని స్నేహితుడిగా కనిపించనున్నాడు. అతని పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ చిత్రంలో రోషన్ కూడా నాని లాగా రగ్గడ్ గెటప్ లో కనిపించనున్నాడు. నాని ఈ చిత్రం కోసం తెలంగాణ యాస భాషను నేర్చుకుంటున్నాడు.ఇటీవల విడుదలైన దసరా మోషన్ పోస్టర్ ఉత్కంఠను పెంచిన సంగతి తెలిసిందే. వీ చిత్రం తర్వాత మరోసారి నానీ నెగెటివ్ రోల్ ని పోషిస్తున్నారు. కీర్తి సురేష్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. %బూాం% సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సముద్రఖని- సాయి కుమార్ -జరీనా వాహబ్ కూడా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా.. సత్యన్ సూర్యన్ ఛాయాగ్రాహకుడిగా పని చేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ చేయనున్నారు. రోషన్ మాథ్యూ 2015లో విడుదలైన మలయాళ చిత్రం ఆది కప్యారే కూటమణితో కెరీర్ ని ప్రారంభించాడు. తదుపరి ఆనందం అనే చిత్రంతో పేరొచ్చింది. మూథోన్ తో హిందీలో కూడా అడుగుపెట్టాడు. అనురాగ్ కశ్యప్ చోక్డ్‌లో నటించాడు. ఈ ఏడాది తమిళ చిత్రసీమలోకి కూడా అడుగుపెట్టనున్నాడు. తెలుగులో నేచురల్ స్టార్ తో కలిసి రంగ ప్రవేశం చేస్తుండడం ఆసక్తికరం. పృథ్వీరాజ్- ఫహద్ ఫాజిల్ తరహాలోనే మాథ్యూస్ కి కూడా ఇక్కడ పేరొస్తుందనే భావిస్తున్నారు.

# లేటెస్ట్.."ఎన్టీఆర్ 30 పై ఇంట్రెస్టింగ్ బజ్..!

ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన లేటెస్ట్ భారీ సినిమా "రౌద్రం రణం రుధిరం" రిలీజ్ కి రెడీగా ఉన్న సంగతి తెలిసిందే. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా తర్వాత కూడా ఎన్టీఆర్ లైనప్ అంతే సాలిడ్ గా ఉంది. ఇద్దరు పర్ఫెక్ట్ దర్శకులతో ప్లాన్ చేసుకున్న తారక్ మొదటగా అయితే తన బ్లాక్ బస్టర్ దర్శకుడు కొరటాల శివ తో తన 30వ ప్రాజెక్ట్ ని చేయనున్నాడు.మరి ఈ సినిమాకి సంబంధించి అయితే ఆల్రెడీ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కొన్ని అంచనాలు పెట్టేసుకున్నారు. మరి అవి ఆల్ మోస్ట్ నిజం అయ్యేలానే కనిపిస్తుండగా ఇంకో ఇంట్రెస్టింగ్ బజ్ ఈ సినిమాపై ఇప్పుడు వినిపిస్తుంది. దాని ప్రకారం ఈ చిత్రం వచ్చే ఫిబ్రవరి మొదటి వారంలోనే ఈ భారీ సినిమా లాంచ్ అవ్వనున్నట్టు తెలుస్తుంది. మరి దీనితో ఈ సినిమా హీరోయిన్ మరియు మ్యూజిక్ డైరెక్టర్ పేర్లపై ఏమన్నా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# పవన్ మూవీ అయినా దేవి తగ్గట్లేదుగా



దేవిశ్రీప్రసాద్.. టాలీవుడ్ సంగీత ప్రపంచంలో ఓ రాక్ స్టార్. ఈయన పాట చేశారంటే అది ట్రెండ్ సెట్టర్ గా నిలవాల్సిందే. అంతా దేవి సంగీతానికి క్రేజ్ ఏర్పడింది. మెలోడీలైనా ఐటమ్ సాంగ్ లైనా దేవి మార్కు కనిపిస్తుంది. దీంతో ఆయన సంగీతం అందించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించినవి వున్నాయి. అంతలా దేవి మ్యూజిక్ సినిమా విజయంలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే గత కొంత కాలంగా తమన్ రెచ్చిపోవడంతో దేవి మ్యూజిక్ మ్యాజిక్ జోరు కాస్త తగ్గింది.అల వైకుంఠపురములో బ్లాక్ బస్టర్ తో ఎక్కడ విన్నా తమన్ మాట.. పాటే వినిపించడం మొదలైంది. ఏ స్టార్ హీరో సినిమా గురించి చర్చ మొదలైనా తమన్ పేరు ప్రథమంగా వినిపించడం మొదలైంది. అయితే ఆ లెక్కల్ని పుష్ప సరి చేసింది. ఈ సినిమాకు దేవి అందించిన సంగీతం పాటలు ఓ రేంజ్ లో పాన్ ఇండియా వ్యాప్తంగానే కాకుండా వరల్డ్ వైడ్ గా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా శ్రీవల్లి... సామీ సామీ... సాంగ్స్ కి క్రేజ్ పీక్స్కి వెళ్లిపోయింది.దీంతో దేవి క్రేజ్ ఒక్కసారిగా పెరిగి బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ భారీ పోటీ ఏర్పడింది. ఆ క్రేజ్ కి తగ్గట్టే దేవి డిమాండ్ చేయడం మొదలుపెట్టాడు. ప్రస్తుతం పుష్ప ది రూల్‌కి సంగీతం అందిస్తున్న దేవి శ్రీప్రసాద్ .. పవర్స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న భవదీయుడు భగత్ సింగ్‌కు సంగీతం అందించబోతున్నాడు. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతోంది.త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఈ చిత్రానికి దేవి శ్రీప్రసాద్ భారీ స్థాయిలో పారితోషికం డిమాండ్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. పుష్పకు ముందు ఒక సినిమాకి 3 కోట్లు మాత్రమే తీసుకున్న దేవి శ్రీప్రసాద్ భవిధీయుడు భగత్సింగ్ కోసం మాత్రం ఏకంగా 5 కోట్లు డిమాండ్ చేశారని తెలిసింది.పవన్ - దేవిలది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వీరిద్దరి కలయికలో జల్సా గబ్బర్ సింగ్ అత్తారింటికి దారేది వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ వచ్చాయి. ఆ ట్రాక్ రికార్డ్ ని దృష్టిలో పెట్టుకుని మేకర్స్ దేవి అడిగిన మొత్తం ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. డీల్ కుదరడంతో దేవి ఇప్పటికే ఈమూవీకి సంబంధించిన ట్యూన్లని రెడీ చేసే పనిలో బిజీ అయిపోయాడని చెబుతున్నారు. ఈ సారి గత చిత్రాలకు మించి పవన్ అభిమానులకు ట్రీట్ ఇవ్వబోతున్నాడని తెలుస్తోంది.

# 'పుష్ప -2' లో మొండేలు ట్విస్ట్ ఇస్తాడా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తనని తాను పాన్ ఇండియా స్టార్ గా మార్చుకున్న మూవీ పుష్ప ది రైజ్. స్టార్ డైరెక్టర్ సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రం దక్షిణాదితో పాటు ఉత్తరాది బాక్సాఫీస్ ని దుమ్ముదులిపేస్తోంది. తెలుగు తమిళ మలయాళ కన్నడ భాషలతో పోలిస్తే ఈ మూవీ హిందీ వెర్షన్ ఉత్తరాదిలో వసూళ్ల పరంగా సంచలనం సృష్టించింది. ఎలాంటి ప్రచారం చేయకపోయినా బన్నీ క్రేజ్ తో ఈ మూవీ ఏకంగా 85 కోట్ల మార్కుని దాటి ట్రేడ్ పండితులతో పాటు మేకర్స్ ని కూడా విస్మయానికి గురిచేసింది.దీంతో ఈ మూవీ పార్ట్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పుష్ప కు లభించిన క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సుకుమార్ పుష్ప -2 లో భారీ మార్పులు చేస్తున్నారట. యాక్షన్ సీక్వెన్స్ తో పాటు పలు కీలక ఘట్టాల్లో మార్పులు చేసి పాన్ ఇండియా రేంజ్ లో వుండేలా ప్లాన్ చేస్తున్నారట. అంతా ఓకే అయితే పిబ్రవరి నుంచి పుష్ప -2 ని ప్రారంభించాలని ఇప్పటికే మేకర్స్ అండ్ డైరెక్టర్ సుకుమార్ హీరో బన్నీ ఓ నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది.ఇక పార్ట్ 1 ని పుష్ప - శ్రీవల్లి పెళ్లి సీన్ తో ఎండ్ చేసిన సుకుమార్ పార్ట్ 2ని ఎస్పీ భన్వర్ సింగ్ షెకవాత్ (ఫహద్ ఫాజిల్) - పుష్పల మధ్య సాగే ఈగో వార్ గా చూపించబోతున్నాడట. అంతే కాకుండా పార్ట్ 2 కోసం కొంత మంది హిందీ స్టార్ లని కూడా రంగంలోకి దింపబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఒకటి బయటికి వచ్చేసింది.పార్ట్ 1 ని బన్నీ పక్కన అసిస్టెంట్ గా కేశవ.. ఉ రాఫ్ మొండేలు పాత్రలో నటించిన జగదీష్ ప్రతాప్ బండారి చేత ప్రారంభించాడు సుకుమార్. టైటిల్స్ దగ్గరి నుంచి పుష్ప కథని నరేట్ చేస్తూ ప్రేక్షకుల్ని కథలోకి తీపుకెళతాడు. ఎబ్ సిరీస్ లలో చిన్న చిన్న పాత్రలు వేసుకునే చిన్ననటుడు జగదీష్ కు అప్పగించడం ఏంటని అంతా అవాక్కయ్యారు. ఇంతకీ ఎవరీ నటుడు ఎక్కడా చూడలేదే.. తమిళ్ నుంచి తీసుకొచ్చారా? అని ఆరాలు కూడా తీశారు. అయితే ఇతను తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండకు చెందిన వ్యక్తి.పుష్ప -2 లోనూ మొండేలు కేశవకు సుకుమార్ ప్రాధాన్యతనిచ్చినట్టుగా తెలుస్తోంది. రెండవ భాగంలోనూ కేశవ పాత్రకు ప్రాధాన్యత వుంటుందని అతని పాత్రతో పుష్పకు గట్టి షాక్ ఇవ్వబోతున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. పార్ట్ 2 లో పుష్ప సిండికేట్ రారాజుగా రూల్ చేయడం.. దానికి ఎస్పీ భన్వర్ సింగ్ షెకవాత్ (ఫహద్ ఫాజిల్) అడ్డుతగడం అన్నది కథ. కానీ ఈ కథలో మొండేలు కేశవ ట్విస్ట్ ఇస్తాడట. నమ్మిన పుష్ప కే వెన్నుపోటు పొడిచి కథని కీలక మలుపు తిప్పుతాడని ప్రచారం జరుగుతోంది. నిజంగా ఇది బన్నీ ఫ్యాన్స్ కి అదిరిపోయే ట్విస్టే అంటున్నారు. ఇది ఎంత వరకు నిజమన్నది తెలియాలంటే పుష్ప -2 విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# ఐసోలేషన్ కోసం గోవాకి బంగార్రాజు



చాలా రోజుల తరువాత కింగ్ నాగార్జున బంగార్రాజు చిత్రంతో సూపర్ హిట్ ని సొంతం చేసుకున్నారు. 2016లో వచ్చిన సోగ్గాడే చిన్ని నాయన చిత్రానికి సీక్వెల్ గా తెరకెక్కిన ఈ చిత్రం అనూహ్యంగా ఆర్ ఆర్ ఆర్ రాధేశ్యామ్ భీమ్లా నాయక్ సంక్రాంతి బరి నుంచి తప్పుకోవడంతో సోలోగా సంక్రాంతి బరిలో నిలిచి బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకుంది. చాలా రోజులగా ఈ మూవీ కోసం ఎదురుచూసిన నాగార్జున దీని ఫలితంపై ముందు నుంచి చాలా కాన్ఫిడెంట్ గా కనిపించారు.చివరికి ఆయన నమ్మకమే నిజమై బంగార్రాజు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచి మరో సారి తన సెంటిమెంట్ ని నిజం చేసింది. ఇందులో కింగ్ నాగార్జున తో కలిసి చిన బంగార్రాజు గా నాగచైతన్య సందడి చేశారు. కృతిశెట్టి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబడుతూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో కింగ్ నాగార్జున్ ఫుల్ హ్యాపీగా వున్నారు.ఈ సక్సెస్ ని ఎంజాయ్ చేస్తున్నారు కూడా. ఇటీవల తిరుపతి వెళ్లి శ్రీవెంకటేశ్వర స్వామిని సతీసమేతంగా దర్శించుకున్న నాగార్జున సడన్ గా ఐసోలేషన్ కోసం గోవా వెళుతుండటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.బంగార్రాజు చిత్రాన్ని ఎలాగైనా సంక్రాంతి బరిలో నిలపాలని నాగార్జునతో పాటు టీమ్ మెంబర్స్ అంతా రాత్రింబవళ్లు రెస్ట్ లేకుండా వర్క్ చేశారు. దీంతో కొంత మందికి కోవిడ్ ఎఫెక్ట్ అయిందట. ఇప్పటికే కొంత మంది ఐసోలేషన్ లోకి వెళ్లిపోయారని మరి కొంత మంది త్వరలో ఐసోలేట్ కాబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా హైదరాబాద్ లో రోజు రోజుకీ కరోనా కేసుల పెరిగిపోతున్న నేపథ్యంలో అమలతో కలిసి నాగార్జున సిటీ వదిలి రెండు వారాల పాటు గోవాకు వెళ్లాలని నిర్ణయించుకున్నారట. ఇప్పటికే బంగార్రాజు ప్రమోషన్స్ పూర్తి కావడం సినిమా విడుదలై రెండవ వారంలోకి ఎంటర్ కావడంతో ఇక ప్రమోషన్స్ అవసరం లేదని రెండు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని ముందు జాగ్రత్తలో భాగంగా గోవాలో ప్రత్యేకంగా ఐసోలేట్ కావాలని తన బార్య అమలతో కలిసి నాగార్జున గోవా వెళ్లిపోతున్నారని తెలిసింది. అక్కడ తమకున్న విల్లాలో రెండు వారాలు గడిపి ఆ తరువాత తిరిగి హైదరాబాద్ రావాలని ప్లాన్ చేసుకున్నారట. ఇప్పటికే నాగ్ .. అమలతో కలిసి గోవాకు పయనమై వుంటారని చెబుతున్నారు.

# ఓటిటిలో కూడా రికార్డ్స్ తోనే వేట స్టార్ట్ చేసిన "అఖండ".!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా "అఖండ" మొన్నటితో థియేటర్స్ లో విజయవంతంగా 50 రోజులు రన్ పూర్తి చేసుకుని నిన్నటి నుంచి ఓటిటి లో కూడా అందుబాటులోకి వచ్చేసింది.మరి ఆడియెన్స్ ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నా ఈ సినిమాకి ఓటిటి లోకి వస్తుండడంతోనే రికార్డుల వేటతో ఈ చిత్రం స్టార్ట్ అయ్యింది. ఈ సినిమా ఇంకా రిలీజ్ అయ్యి 24 గంటలు దాటక ముందే 1 మిలియన్ స్ట్రీమింగ్స్ ఈ చిత్రానికి దక్కాయట. ఇది ఏ తెలుగు సినిమాకి రాని వ్యూస్ అని తెలుస్తుంది.మొత్తానికి మాత్రం బాలయ్య అఖండ సెన్సేషన్ ఓటిటి లో ఓ రేంజ్ లోనే మొదలైంది అని చెప్పాలి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందించగా ద్వారకా క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989